09&10/2013 సెప్టెంబర్ & అక్టోబర్ - 2013

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,

ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి

ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి

## విషయసూచిక


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3- 09 |
| 3. మెర్రీ లైఫ్ | 10- 15 |
| 4. ఫస్ట్ ఆరిజిన్ | 16- 20 |
| 5. మంచితనం | 21- 23 |
| 5. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ (వివరణ) | 24- 26 |
| 7. మాస్టర్ యం.బి.యస్. గారి లేఖలు-యోగ విషయములు | 27-29 |
| 8. మిత్ర వాక్యములు | 30-31 |
| 9. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 32-38 |
| 10. విశ్వాసంతో కూడిన సంకల్పం | 39-42 |
| 11.మనయోగము-పారిభాషకపదవివరణ-ఫోర్స్ | 43-46 |
| 12. పరి ప్రశ్న -డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషములు | 47-50 |
| 13. గ్రంధ పరిచయం | 51-52 |
| 14. సత్య యోగం లో సత్యవతి | 53-59 |
| 15. ప్రత్యేక సాధన దినములు | 60 |


భృక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,

**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.

ఫోన్: 08649-252367, సెల్: 09849522671

## సభ్యులకు విజ్ఞప్తి

**2013వ సం॥నకు సభ్యత్వ రుసుము - రూ.150/-**

**జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-**

**1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు**

SBH A/C No:62203042790, J.Narayana Murthy
IFSC code No: SBHY0020815
లో జమచేసి మాకు వారి అడ్రసు తెలియ చేయవలసినది.

ఎడిటర్
జె.నారాయణమూర్తి

అడ్రస్ :
**J. Narayana Murthy**, Cell: 98495 22671,
12-118, Janapadu Road, Piduguralla - 522 413,
Guntur Dist., A.P.

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను **9849522671** కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన మీకు వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. E-mail అడ్రసు ఉన్నవారు వారి mail అడ్రసును తెలిపిన వారికి E-mail ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రొపెన్ ఫ్రీ ఫ్లో
# మెరిడియన్ ఎడ్జస్టమెంట్

గత సంచిక తరువాయి . . . .

**Previous workers piston of work liked**

**Condense workers world so liked**

**Previous workers** : గతములో పని చేసిన పనివారు. మాస్టరుగారు ఈ సృష్టి పరిణామ క్రమమును రెండు భాగములుగా విభజించినారు. ఒకటి పూర్వ పరిణామ క్రమము. రెండవది నూతనముగ ప్రవేశపెట్టిన పరిణామ క్రమము. పాత పరిణామ క్రమములో అనేక మంది పాలకులను ఏర్పాటు చేసిరి. వారి పరిపాలనకు అవసరమైన అనేక విధి విధానములను నిర్ణయించిరి. ఆ పరిపాలకులందరు మన దృష్టిలో పాలకులయినను పరబ్రహ్మము అయిన మాస్టరుగారి దృష్టిలో పనివారే.

పాలకులు - బ్రహ్మాండములోని అస్థిత్వములు - స్థూల బ్రహ్మాండము నుండి సూక్ష్మ బ్రహ్మాండము వరకు గల ప్రతి లెవెల్ లోని కారణ బ్రహ్మాండములను 360 డిగ్రీలు గల గోళముగా తీసుకున్న ఆగోళములోని అస్థిత్వముల పాలక ఆవరణలను కొన్ని డిగ్రీల కూటమిగా తీసుకొనిరి.

ప్రతి 30 డిగ్రీలు ఒక రాశి : ఆ రాశ్యాధిపతులుగా గ్రహములు

ప్రతి 13.3 డిగ్రీలు ఒక నక్షత్ర రాశి : ఆ రాశ్యాధిపతులుగా నక్షత్రములు

షుమారు ప్రతి 12 డిగ్రీలు ఒక తిది : తిథి అధిపతులుగా దేవతలు

ప్రతి నక్షత్రములోని 4గవ వంతు ఒక నక్షత్ర పాదముగ : 108 నామ రూప స్థితులుగ అనేక కూటములుగా విభజించిరి.

**piston** : పిస్టన్ అనగా చిమ్మిచ్చి కొట్టు చిమ్మన గొట్టము. ప్రతి పాలకుడు తన ప్రభావములను లేక కారకత్వములను తన ఆవరణ నుండి ప్రతి ఇండివిడ్యువల్ యొక్క ఆవరణ లోని తన ప్రమేయ భాగము వరకు కొంత యాంగిల్ ను ఏర్పాటుచేసుకొని దానిద్వారా ఏర్పడిన ఆవరణను చిమ్మన గొట్టముగ ఏర్పాటు చేసుకొనును.

పిస్టన్ వర్కింగ్ : ఒక పిస్టన్ ఆ ఆవరణకు అధిపతి యొక్క ఉ ఛ్వాశ, నిశ్వాశల ద్వారా పిస్టన్ ఆవరణ ఆధిపత్యము వలన వచ్చిన

కారకత్వములను ఆ పిస్టన్ (యాంగిల్) ద్వారా చిమ్ముటను 'పిస్టన్ వర్కింగ్' అంటారు.

పైన చెప్పిన ప్రకారము పిస్టన్ అనగా రాశి చక్రములోని ఒక యాంగిల్ అని మనక అర్ధము అయినది. ఈ యాంగిల్ ను మన్వంతర పర్యంతముగా పొడిగించిన లేక ప్రొలాంగ్ చేసిన ఆ యాంగిల్ ద్వారా ఆ ఇండివిడ్యువల్ జన్మాంతరములలొ పొందవలసిన అనుభవములు మొత్తము ఆ చిమ్మన గొట్టము లేక ఆ యాంగిల్ ద్వారానే చిమ్మబడుచూ ఘనీభవించును. క్రమ ప్రక్షాళన (రెగ్యులర్ పిస్టన్ వర్కింగ్)తో ఈ జన్మద్వారానే పాస్ట్ ప్రజంట్ ఫ్యూచర్ లలో గల ద్రవ్యరాశిని మొత్తమును తొలగించవచ్చును. ఒక జన్మలో ఏర్పడ్డ యాంగిల్ ను మన్వంతరములు, కల్పముల వరకు పొడిగించిన ఆ పొడిగింపులో అనేక బోర్డర్లు ఉండును. అవి అన్నియు పర్మియబుల& మెంబ్రేన్స్. కానీ పాలకులకు చిమ్ముట సాధ్యమైన పని కాదు. కానీ నూతన విధానము ప్రకారము అది సాధ్యమే. అది సాధ్యపడుటకు మన అంతరమున గల shain సహకారము ఉన్న దాని సామర్ధ్యము పాలకుల పనికి ఊతముగ ఉండును.

**Previous workers piston of work liked** : గత పరిణామ క్రమములో పనిచేయుచున్న పరిపాలకులు తమ ప్రజ అయిన జీవుల మీద తమ కారకత్వ ఆపాద పిస్టన్ ప్రక్రియను లేకుండా చేసి అనగా 'పిస్టన్ వర్క్' ను  ఆ పిస్టన్‌ను నడుపు పాలకుని (వర్కర్‌ను) ఈ నామము ద్వారా తొలగించుట జరుగును. ప్రీవియస్ వర్కర్స్ పిస్టన్ (వర్కర్స్ యొక్క శ్వాసక్రియ) ను తొలగించినను ఆ పిస్టన్ ద్వారా జరుగ వలసిన క్రియావిధానము మాత్రము జరుగవలసినదియే (వర్క్ లైక్డ్) . వర్కర్ ఉండవద్దు కానీ వర్క్ జరగాలి. ఆ వర్క్ అవసరము. అది ఆ ఇండివిడ్యువల్ కు అవసరము. జరుగవలసిన క్రియా విధానము మాత్రము ఆ ఇండివిడ్యువల్ సాధారణ పురోగతి అయిన పరిణామ క్రమమునకు  అవసరమైనది, మరియు పరబ్రహ్మ పరముగా ఆ పరిణామ క్రమము జీవునకు ఇష్టమైనది. అనగా జన్మ పరంపరలో ప్రతి జన్మా ఆ జన్మలోని ప్రతి క్రియా ఆ ఇండివిడ్యువల్ కు

తప్పనిసరిగా అవసరమైనవే అని తెలియుచున్నది. అందువలననే కారకత్వములను అందించు పిస్టన్ వర్క్ చేయు పాలకులను తీసివేయవలనయను గానీ, ఆ జన్మలో ఒక జీవి పొంద వలిసిన అనుభవములను తీసివేయుటకు మాస్టరుగారు అనుమతించుట లేదు. ఒక జన్మలో ఒక జీవి పొందవలసిన అనుభవములను అతను పొందవలసినదే. ఆ అనుభవములను అనుభవించుటలో గల కర్మ బంధములను తొలగించు కొనుట వలన ఆ అనుభవము వలన వచ్చు సుఖ దుఃఖములు భరించగలిగినట్లుగ ఉండును.

ఇక్కడ మనము గమనించవలసిన విషయము ఒకటి ఉన్నది. ఈ యోగములోనికి వచ్చిన వారి సిస్టమ్ లోనే నూతన యోగ విధానము ప్రవేశ పెట్టబడినది. ఈ నూతన విధానము వలన ఈ యోగ సాధకుని సిస్టమ్‌ను నడిపించు బాధ్యత సాక్షాత్తు పరబ్రహ్మము అయిన మాస్టర్ సి.వి.వి. గారి గ్రేస్ ఫిజికల్ మాస్టరుగారి హయ్యర్ ద్వారా ప్రతి సాధకుని సిస్టమ్ లో ఉండి సాధకుని నూతన విధాన ప్రక్రియ ద్వారా నడిపించుట అనే ప్రక్రియను తానే స్వయముగ చేపట్టెనని మన యీ యోగము చెప్పుచున్నది. మన రాశి చక్రములో గల ప్రతి చిమ్మన గొట్టమును పాలించు ప్రస్తుత పాలకులను తొలగించి తనే స్వయముగ పాలించును.

**Condense workers world so liked :** మనము చూచున్న ఈ ప్రపంచము కంటిన్యువస్‌గా ఒక క్రమ విధానములో ఘనీభవించుచున్నది. దీనిని వర్కర్స్ వరల్డ్ అని మాస్టరుగారు అనిరి. ఇక్కడ ఘనీభవ సూత్రమలను మనము గమనించవలయును. ఒక మూసివుంచిన పాత్రలో ఉన్న ఆవిరి(గ్యాస్) ఘనీభవించవలయునన్న ఆ పాత్ర లోపల ఆ గ్యాస్ ఉన్న పరిమాణము, ప్రెజర్, టెంపరేచర్ ల మీద ఆధారపడి ఉండును. గ్యాస్ లిక్విడ్ అగుటకు, లిక్విడ్ సాలిడ్ అగుటకు ఆయా స్థితుల మధ్య ఒక సమ తుల్యత (హెూమొజీనియస్‌నెస్)

ఉండును. ఈ హెూమొజీనియస్‌నెస్ ఎల్లవేళల మైంటేన్ అగను. ఒక ఇండివిడ్యువల్ ఆవరణకు జన్మ జన్మల పరంపర అయిన పాస్ట్ ప్రజెంట్ ఫ్యూచర్ ల తో అనుసంధానము ఉండుట వలన ఈ ఆవరణలోనికి పాస్ట్ ప్రజెంట్ ఫ్యూచర్ లలోని విషయ పరంపరను క్రమముగ ఘనీభవించునట్లు చేయుట సాధ్యమే.

ఈ విధముగ క్రమముగ ఘనీభవించటము అనే విధానము వలన అప్పటికప్పుడు ఉన్న స్థితి పూర్తి అయిన వెంటనే అక్కడ ఆ ఆవరణలో గల ఇంకనూ ఘనీభవించని విషయములు క్రమముగ ఘనీభవించును. స్థూలమునకును మహాశూన్యమునకును మధ్య అక్షల కోట్ల ఆవరణలు క్రమముగ సాంద్రతా బేధములతో ఘనీభవించి ఉన్నవి. ఇవి అన్నియును క్రమముగ ప్రక్షాళన అయి మహాశూన్యఆవరణతో గల ఒక లిమిట్ ఏర్పడుటయే అక్ష్యము. అదియే ఇండివిడ్యువల్ యొక్క ఇవాల్వ్డ్ ఎబ్సల్యూట్.

ఇక్కడ మనము గమనించవలసిన విషయము ఒకటి కలదు. నూతనయోగ సాధకుని విషయములో ఆ సాధకుని ఆవరణలోని ప్రతి పాలకుని - సాధకుని మధ్యగల పిస్టన్ వర్క్‌ను తొలగించుట వలన, మరియు ఆ ఆవరణలోని విషయములను ఆవిరియగునట్లు చేయుట, ప్రక్కకు నెట్టుట, లేకుండా చేయుట మొదలగు పనుల వలన ఆ ఆవరణలో ఘనీభవించినవి అయిపోవుట వలన ఇంకనూ ఘనీభవించ వలసినవి ఘనీభవించుట వలన పూర్తిగా ఆ ఆవరణను ప్రక్షాళన చేసినట్లు అగును. ఈ విధముగ రాబోవు జన్మ పరంపరలోని అన్ని విషయములను లేకుండా చేయుట సాధ్యమే. ఈ విధానము మొత్తమును పాత విధానపు వర్కర్స్ అమలు పరచలేరు అందువలన ఆ బాధ్యత సాక్షాత్తు పరబ్రహ్మమే నిర్వహించును. మనకు గల మెరిడియన్ నామములలో ప్రత్యేకమగ ఈ నామము ద్వారా సాధకుని స్పిరిచ్యువల్ పురోగతి వేగవంతమగును.

ఈ మెరిడియన్ వర్క్ యాక్టివేట్ అయినప్పుడు పైన చెప్పిన ప్రక్రియ మొదలగును. మనకు ఇక్కడ ఒక అనుమానము రావచ్చును. గ్రహములు, రాశులు, నక్షత్రములు మొదలగు వాటికి రెగ్యులేషన్స్ ఇచ్చినారు. అనగా వాటి పరిపాలనా విధానములో మాస్టరుగారు వాటికి పాలక పరమైన సవరణలను ఏర్పాటు చేసినట్లుగ చెప్పుకొనినాము. పరిపాలకులు ఉండి పరిపాలన చేయుటకు వారికి మాస్టరుగారు అనుమతి నిచ్చినట్లుగ అర్ధమగను. కానీ పైనామము ద్వారా పాలకులనే తొలగించినట్లుగ అర్ధమగుచున్నది. దీనిని ఎట్లు సమర్ధించుకొనవలయును? గ్రహములు, రాశులు, నక్షత్రములు మొదలగు పాలకులు యం.పి.యన్. లెవెల్ వరకు గలరని రాశి చక్రము ద్వారా మనకు

తెలియుచున్నది. అదే విధముగ యం.పి,యన్. లెవెల్ లోనే ఒక ఇండివిడ్యువల్ రూపము తీసుకొని బీజము తయారగునని తెలియుచున్నది. బీజము తయారగుటకు కావలసిన ఏర్పాట్లన్నీ కూడా ఇంకా సూక్ష్మాతి సూక్ష్మ స్థితులలో జరుగును. అక్కడ కూడా పాలకులు కలరు. మరి పాలకులను తొలగించుట ఎక్కడ ఎప్పుడు జరుగును? రాశి చక్రము అనగా ఒక స్థలమును దాని కేంద్ర పరముగ డిగ్రీలుగ విభజించుట కోణ సముదాయముగ వేరు వేరు అతి చిన్న ఆవరణలుగా విడగొట్టుట జరుగును. ఈ ఆవరణల ఏర్పాటుకు ఎంతో కొంత అడ్డు గోడలు అవసరము. రాశి చక్రమును ఒక సెకను "టైమ్ స్పేస్"లు గనే విభజించుట జరిగినది. వీటిని సెకండ్స్ ఆర్చ్‌లు అంటారు. అతి సూక్ష్మ స్పేస్‌ను కూడా సెకండ్స్ ఆర్చ్‌లుగా విభజించినను ఆ సెకండ్స్ ఆర్చ్ ఆవరణలలో గ్రహములు పనిచేయుట జరుగును. కానీ మనయోగము ద్వారా రాశిచక్రములోని అన్ని అడ్డుగోడలను తొలగించి పూర్తి ఆవరణను "ఎమ్టీ ఎబ్సల్యూట్" గా మార్చవలసి ఉన్నది. అందువలన సెకండ్స్ ఆర్చ్ కంటే అతి సూక్ష్మ ఆవరణలలో గ్రహములు సామర్థ్యముతో పనిచేయలేవు. అదియునుగాక ఒక జన్మ రాశి చక్రములోని గ్రహములు ఆ జన్మ లేక కొన్ని జన్మల విషయములను మాత్రమే ప్రస్థుత రాశి చక్రము వరకు చేర్చి, వాటికి అప్పచెప్పిన నూతన విధాన ప్రక్రియను అమలు చేయగలవు. అదే విధముగ రాబోవు జన్మపరంపరలనుకూడా కొంతవరకు మాత్రమే ప్రక్షాళన చేయు సామర్థ్యము వాటికి కలదు. ఈ విధముగ అవి పని చేయలేని పరిస్థితులలో వాటిని తొలగించి అవి ఇవ్వవలసిన పరిణామములను ఈ రాశి చక్రము ద్వారానే వచ్చునట్లుగ ఈ నామము ద్వారా పరబ్రహ్మ (బ్రహ్మ) ప్రమేయము పైన చెప్పినట్లుగ పనిచేయును.

**8. First falls vacuum air carry out**

**First vacant fireless air Carry out.**

**air carry out:** పరబ్రహ్మము అనేది ప్యూర్ స్పెసిఫిక్. ఈ ప్యూర్ స్పెసిఫిక్ అనేది తనలాంటి స్పెసిఫిక్ లను తయారు చేయతలచినది.

ఈ క్రమములో బిగిన్, నిల్, నన్, వేకెంట్ అనేవి క్రమముగా ఒక ఇండివిడ్యువల్ స్పెసిఫిక్ తీసుకొను అవస్థలు. ఈ అవస్థలలో బిగిన్ అనేది మొదటి స్పెసిక్ అవస్థ. ఒక ఇండివిడ్యువల్ కు మహాశూన్య స్థితిలో తనదైన ఒక ప్యూర్ స్పేస్‌ను ఏర్పాటు చేయబడిన దానిని ఒక స్పెసిఫిక్ ప్యూర్ అంటాము. సృష్టి మొత్తము ఈ ఏర్పాటు కొరకే నియమింపబడినది. ఈ విధముగ అనేక ఇండివిడ్యువల్స్‌కు స్పెసిఫిక్ ప్యూర్‌లను ఏర్పాటు చేయుట ఈ యోగ లక్ష్యము. బిగిన్ స్పెసిఫిక్‌లు స్పెసిఫిక్ ప్యూర్ లు గా మారుటకు బిగిన్ స్పెసిఫిక్ 12 స్థాయిలుగా 12 స్పెసిఫిక్ లుగా రూపాంతరము చెందుతూ, మార్పులను పొందుచూ, పొందిన ప్రతి మార్పును తన నూతన ఆవరణగా తనను మూసి ఉంచుకొను లేక దాచి ఉంచుకొను "ఒఊ" ను పొంది ఉండును. ఇట్లాంటి 12 స్పెసిఫిక్ ఒఊలు గల ఒక అతి సూక్ష్మ అస్థిత్వమును తన నుండి తన బాహ్యమునకు తనకు గల జంప్‌కిల్ ప్రాపర్టీ ద్వారా గుర్రప్పు ఎగురు లాగా గెంతి ముక్తి కొరకు బాహ్యమునకు వచ్చినది. దీనిని మాస్టరుగారు 'ఐర్ ఎస్కేప్' అనిరి. ఈ 12 స్పెసిఫిక్‌లు గల ఒఊను 'air' అనిరి. ఈ ఐర్ క్రమముగ విశ్వములో రూపము తీసుకొనుటకు తను తనతో తనలో ధరించుచూ తను (ఐర్) క్రమాను గతిగా పొందిన స్థాయిలను 'air carry out ' అను పదముతో చెప్పుట జరిగినది. వీటిలో మెరిడియన్ స్థాయి గురించి మెరిడియన్ నామములలో ప్రస్థావించుట జరిగినది.

ఇక ఈ నామము గురించి : వాక్యూమ్ అనగా పరబ్రహ్మమునుండి స్పందనలను గ్రహించి పని చేయగల స్థితి.

**First falls vacuum air carry out :**ఈ బ్రహ్మము అనేది ఒక ఇండివిడ్యువల్ చేరవలసిన అత్యున్నత స్థానము. బ్రహ్మము చేత మౌల్డ్ కావలసిన ఇండివిడ్యువల్ లోని ఒక స్థితి 'వాక్యూమ్'. పరబహ్మ ప్రమేయము ఇండివిడ్యువల్‌లో ప్రవేశించు స్థానము వాక్యూమ్. ఈ వాక్యూమ్ తన నుండి తన తరువాతి స్థానములోనికి ప్రవేశించుటను

'ఫాల్స్' అంటారు. వాక్యూమ్ తనలో గల పరబ్రహ్మ ప్రమేయములను తన నుండి స్రవింపచేసి వాటిని తన నుండి విడుదలచేయును. ఈ విధముగ విడుదల చేయుటను 'వాక్యూమ్ ఫస్ట్ ఫాల్స్' అంటారు. వాక్యూమ్ నుండి విడుదల అయిన వాటిని 'ఐర్ కారీ ఔట్' అనగా ఐర్ ధరించి తనతో తీసుకు వెళ్తుంది.

**First vacant :** ఈ "వేకెంట్" అనేది ప్రతి ఇండివిడ్యువల్‌కు మొదటి స్థితి. ఇది పరబ్రహ్మములో ఇండివిడ్యువల్ మొదలయిన స్థితి. పరబ్రహ్మము యొక్క సరాసరి ప్రమేయము **(shain)** ద్వారానే జరుగును. ఇండివిడ్యువల్ తృప్తి స్థానము చేరుట కొరకు తపన పడి ప్రతిస్పందించు స్థితికి పూర్వము ఉన్నస్థితిని 'ఫస్ట్ వేకెంట్' అంటారు. అనగా అప్పటికి స్పెసిఫిక్ లో పరబ్రహ్మమనుండి వచ్చు 'త్రో' కు ప్రతి స్పందన మొదలు కాలేదు కావున అక్కడ ఇంకనూ ఫ్రిక్షనల్ వేడి ఉద్భవించలేదు. దానిని ఫస్ట్ వేకెంట్ ఫైర్‌లెస్ (వేడిఉద్భవించని మెదటి వేకంట్) అంటారు.

ఇలాంటి 'ఫస్ట్ వేకెంట్ ఫైర్‌లెస్' ను 'ఐర్ కారీ ఔట్'. అనగా బ్రహ్మ ప్రమేయము గల 'వాక్యూమ్' ధారలు, ఇంకనూ ఫైర్ ఉద్భవించని 'ఫస్ట్ వేకెంట్' ను, ఇండివిడ్యువల్ మూలములను తనలో దాచుకొని విశ్వములోనికి వచ్చిన 'ఐర్' ధరించి ఉన్నది. ఈ 'ఐర్' విశ్వములో రూపము తీసుకొను జీవమునకు ఆధారము. ఈ 'ఐర్' యొక్క స్పందనలే విశ్వములోని రూపమునకు జీవ స్పందనలు. ఈ 'ఐర్' యొక్క స్రవములే జీవమునకు ప్రాణ ధారలు. ఇవియే జీవమునకు స్వకీయ శక్తి ధారలు. ఈ స్వకీయ శక్తి ధారలు మన నూతన యోగములో చెప్పబడ్డ న్యూ డైరెక్ట్ లైన్ ప్రిన్సిపుల్స్, అనగా స్వకీయ శక్తి ధారలు తనలోని బ్రహ్మమునుండియే అనగా తనలోని **shain** నుండివచ్చుచున్నవని ఈ నామము ద్వారా తెలియుచున్నది.

మిగతా .... రాబోవు సంచికలో

M.శ్యామల

**Mobile No: 95059 33444**

విశాఖపట్నం.

సృష్టి పరిణామ క్రమములో మానసిక స్థాయి వరకు ఎదిగిన మానవుడు మరింత సద్వికాసం పొంది దివ్యుడుగా అయి బ్రహ్మత్వాన్ని పొంద వలసిన క్రమంలో వున్నాడు.

మానవుడు మృత్యువును జయించి బ్రహ్మత్వాన్ని పొందాలన్న కోరిక ప్రాచీనం నుంచి వున్నా అది వ్యక్తిగతంగానే వుండేది. అంతటా నిండిన బ్రహ్మత్వాన్ని అడుగుతూ అది నాకొక్కడికే కావాలనుకోవటం దానిని లిమిట్ చేయటమే కాబట్టి అది సాధ్యం కాలేదు. అది అందరు పొందదగినదే అనే ఆలోచన వారికి రాలేదు. అప్పుడు ఉన్న సృష్టి పరిమితులు వారినంతకంటే ముందుకు వెళ్ళనీయలేదు కాబోలు. అంతే కాదు, ప్రకృతికూడా మానవుడ్ని తన కనుసన్నలలో తన ఆధిపత్యం క్రింద, కొంతవరకు ఎదగటానికి యిష్టపడుతుందే కాని సంపూర్ణ స్వేచ్ఛను ప్రసాదించటానికి ఒప్పుకోదు. అందుకే అది సృష్టి రహస్యాలను భ్రిక్తంగా (మూతవేయటం) ఉంచుతుంది.

అది ఎలాగంటే మనల్ని మనం గమనిస్తే మన పుట్టుక ఎవరో తెస్తే వచ్చి పడ్డట్టుగా భూమి మీదకు వస్తాము. మన తల్లిదండ్రులు, మనకు ఇవ్వబడిన శరీరపు కొలతలు, మానసిక ఆరోగ్యం, యిలా వేటిలోను మన ప్రమేయం లేదు. మన ఆరిజిన్ మనకు తెలియదు. పుట్టాక కూడా "నేను" అన్న స్పృహ వెంటనే ఉండదు. నాకు ఊహ తెలిసినప్పటినుంచి అంటాం. అంటే నీ గురించి నీకు పుట్టిన మూడు నాలుగేళ్ళకు కాని కొంత అవగాహనకు రాదు. యిక భవిష్యత్ అసలే

తెలియదు. అంటే ఎవరో స్క్రిప్ట్ రాస్తే నటించి వెళ్ళిపోయే నటుల లాగా వుటుంది ఈ మాయాజీవితం.

ఇక పెద్దలు చెప్పినదానిని బట్టి ప్రాణము, జ్ఞానము, సత్యము లాంటివి పరాశక్తినుంచి - త్రిమూర్తులకు ఇవ్వబడి - వారినుండి దేవతా గణాలకు, గ్రహ నక్షత్రాదులకు, వారి నుంచి మనకు పంచబడుతున్నాయి. యీ అధీనతా వరుసలో జరిగిన సృష్టిని "మేజర్ ట్రిపుల్" వర్క్గా చెప్పారు. వీరి ద్వారా మనకు అందివ్వబడే ప్రాణ ధారను 'థీఫ్ లైఫ్' గా చెప్పారు. ట్రిక్ (మాయ) తో కలిసి నడిచిన సృష్టి కనుక యిక్కడ ప్రతిదీ ద్వంద్వమే. ప్రాణంతో సహా ఏదీ పర్మెనెంట్ కాదు. సత్యం - అసత్యం, శాంతం - రౌద్రం, ప్రేమ - ద్వేషం, పుట్టుక - చావు, వెలుగు - చీకటి యిలాగున ఉన్న కలబోతతో వాటిని వేరుచేయటం తెలియక కొట్టుమిట్టాడుతున్నాం.

ఈ లోపాలను గమనించిన ఆరిజిన్ సృష్టిని చక్కబరచడానికి సంకల్పించింది. సాక్షాత్తు ఆది తత్వమునకే మానవుని అమృత తుల్యునిగా చేయాలన్న సంకల్పం కలిగింది. హేలీస్ కామెట్ (తోకచుక్క) ద్వారా ఈ బ్రహ్మీయమైన సందేశాన్ని కొన్ని జన్మలుగా అదే పనిలో ఉన్న సి.వి.వి. గారికి అందించింది.

కామెట్ మాన్‌ఫారమ్ కి నాంది పలికింది అన్న ఊహ వుంది కదా! బహుశ అందుకే మన అప్‌లిఫ్ట్‌మెంట్ కు దానికి లింక్ ఉందేమో. ఏమయినా అది విశ్వ అతిథి. తన ప్రయాణంలో విశ్వంలో ఎక్కువ భాగాన్ని కవర్ చేస్తుంది. బ్రహ్మ ప్రేరితులయిన మాస్టరుగారు మేజర్ ట్రిపుల్ ద్వారా యిప్పటివరకు జరిగిన సృష్టి పరిణామ క్రమాన్ని గమనించి సృష్టిలోను, మానవునిలోను, ఉన్న లోపాలను గుర్తించారు. వాటిని సవరించి అనంత ప్రాణా అందరకూ అందేందుకు సంబంధించిన డివైన్ ప్లాన్ కు శ్రీకారం చుట్టారు.

అనంత ప్రాణం మానవునకు అంది నిలవడానికి తనకు తానే తనను ఒక వాహికగా మలచుకొన్నారు. ఈ 'మెర్రీలైఫ్' సత్యలోక సంబంధమైనది. మహాపరనిర్వాణ(సహస్రారం) స్థాయిలో యిది జరుగుతుందని గుర్తించారు. ఈ వర్కు 'మేజర్ ట్రిపుల్' కి సంబంధించినదిగా చెప్పబడినది. హేలీస్ కామెట్ భూమినుండి దూరంగా జరిగే సమయానికి యీ 'న్యూలైఫ్ ప్రిన్సిపుల్' కి సంబంధించిన వర్క్ మొదలయింది. అలా మేజర్, మైనర్ ట్రిపుల్స్ ద్వారా నడుస్తున్న సృష్టి కథను సమన్వయించటంలో యిది co-met అయింది.

మానవత పెరిగి పెరిగి దివ్యత్వాన్ని నింపుకొన్నప్పుడు ఈ నూతన ప్రాణ తత్వాన్ని (న్యూ లైఫ్ ప్రిన్సిపుల్) అందుకోగలుగుతాడు. నేను, నాది, నాకు సంబంధించినవి అనే ప్రజ్ఞా పరిధిని దాటి ప్రజ్ఞా కేంద్రంగా ఉన్నప్పుడు ఇది నడుస్తుంది. అతడు ప్రేమమయుడై సర్వజ్ఞత్వాన్ని పొంది శాశ్వతుడుగా భువిలో మనగలగడమే మెర్రీ లైఫ్‌గా చెప్పబడుతుంది.

మాస్టరుగారి డివైన్ ప్లాన్ ప్రకారం పాత సృష్టి కొనసాగుతూనే నూతన సృష్టికి సంబంధించిన ప్రక్రియ జరుగుతుంది. అందుకుగాను ప్రేయర్స్, ప్రిన్సిపుల్స్ కోర్సులు, ఎడ్జస్ట్‌మెంట్స్ యిచ్చారు. యివి మానవులకు, భూమికి, గ్రహాలకు, రాశులకు కొత్త ఫోర్సు యిచ్చి మెర్రీ లైఫ్‌ను రిసీవ్ చేసుకొనేటట్లు చేస్తాయి.

కాస్మాస్ ముద్దుబిడ్డ మానవుడు. మనలో ఉన్న నెర్వస్ సిస్టమ్‌కు కాస్మాస్ నెర్వస్ సిస్టమ్‌కు ఉన్న ఈ సంబంధం కారణంగా మనలో మార్పుచేయాలంటే కాస్మాస్‌లోను చేయాల్సి వచ్చింది. నక్షత్రాలు, గ్రహాలు ప్రకృతికి లోబడి పనిచేసేవే. ప్రకృతి, మనిషి తనకు లోబడి వుండటానికి ఇష్టపడుతుంది తప్ప అతని స్వ-ఇచ్ఛను ఇష్టపడదు. అందువలన గ్రహాలు మొదట్లో మొరాయించినా ఆజ్ఞాపించింది

మాస్టరుగారు కాబట్టి ఒప్పుకోక తప్పలేదు. వాటికి కొత్త ఫోర్సు ఇవ్వటానికి రెగ్యులేషన్స్ చేశారు. శాశ్వతానందానికి డైరెక్ట్ రూట్ వేశారు.

తరువాత భూమి విషయాన్ని కూడా కొంత చెప్పుకుందాము. భూమికి రాని స్థిరత్వం భూమి పుత్రులమైన మనకు రాదు. భూమి బరువు పైన (టాప్) క్రింద (బాటమ్) సమానంగా లేకపోవటంవల్ల అది కొంత వంపు తిరిగిన కక్ష్యలో తిరుగుతుంది, అందువల్ల దానికి పర్మనెంట్ సెంటర్ ఫార్మేషన్ జరుగలేదు. అది మనిషి ప్రాణాన్ని తగ్గిస్తుందని గమనించిన మాస్టరుగారు దాని వంపు సరిచేయబడి యితర గ్రహ ప్రభావాలు పడకుండా ఒలిడియర్ మొదలైన కోర్సులు, ఎర్తు మౌల్డింగ్ ప్రన్సిపుల్స్ చేయడం జరిగింది. చంద్రుడు భూమి మధ్య దూరాన్ని పెంచటం ద్వారా మనస్సు మీద అతని చెడు ప్రభావాన్ని తగ్గించారు.

మాస్టరుగారు భూమి కి ఉన్న మూడు ఆవరణల గురించి చెప్పారు.

- భూమి చుట్టూ ఆవరించిన 'ఈథర్', సూర్యుని వేడి, చంద్రుని చల్లదనం కలవడం వల్ల ప్రాణ సంతతి ఏర్పడి పెరగటానికి దోహద పడ్డాయి, ఇది భూమినుండి 20,000 మైళ్ళ వరకు వ్యాపించి వుంది.
- అక్కడినుండి చంద్రుని ఆవరణ వరకు యాస్ట్రల్ కవర్
- అవి దాటిన తరువాత ఉండేది మెంటల్ కవర్.

ఇందులో రెండు దశలు.
1. అరూపం
2. రూపం

- రూపదశలో అనగా మనసుకు అందే దశలో గ్రహాలు రాశులతో కూడిన రాశి చక్రం ఉంటుంది.

- అరూపం అంటే రూపం లేని స్థితి యిది. బుద్ధిక్ లెవెల్ కి మాత్రమే టచ్ అవుతుంది.

ఈ బుద్ధిక్ సెంటర్ మనలోని క్రింది సెంటర్స్‌కి పై సెంటర్‌కు బ్రిడ్జ్ లాంటిదని చెప్పవచ్చు. ఎందుకంటే మనస్సును అంతరంగం వైపునకు త్రిప్పినిర్వాణవైపుకు మరల్చేది ఇదే. మనస్సు అంతర్ముఖమై పరనిర్వాణ, పరనిర్వాణ స్థాయిని అందుకొని సర్వము ఏకాత్మగా అనుభవ మవటానికి లింక్ ఏర్పడేదిక్కడే.

ఇక మానవుని విషయంలో మాస్టరుగారు చేసిన వర్కు అర్థంకావటానికే కొన్ని వేల జన్మల సాధన చేయాలి! అందుకే వారు సాధనలో "మీరేమీ చేయవద్దు, నేను ఏమి చేస్తున్నానో గమనించగలిగితే చాలు" అన్నారు. అది కూడా అంత తేలికైన విషయం కాదని మనందరికీ తెలుసు. మాస్టరుగారి ద్వారా జరుగుతున్న జరుగబోయే కొన్ని మార్పుల గురించి . . .

- సహస్రహారం ఏర్పాటు - మెర్రీ లైఫ్ మనలో నడవటానికి
- హితు ఫార్మేషన్ - కుండలిని నుండి సహస్రారానికి లింక్ కోసం
- డిప్లొమ పాయింట్ - వచ్చిన ఎనర్జీని నిలుపుకోవటం
  అవసరమైనప్పుడు డిస్ట్రిబ్యూట్ చేయగలగటం
- హార్ట్ సెంటర్ అవటం - ప్రకృతి పురుషుల బ్యాలెన్స్

సాధనలో మనం మాస్టరుగారి నామం ఉచ్చరించటం అనేది కుండలినికి 'కీ' లాంటిది. సాధకులుగా మనకు బ్రహ్మత్వం అమరత్వం మీద తీపి ఉండాలి. తమ మనసులోని కల్మషాలను గుర్తించి తీసేయటం ద్వారా మనలో ఆధ్యాత్మికాసక్తి పెరుగుతుంది. సాధన చేస్తూ వుండగా పాత డిపాజిట్లు కరుగుతాయి. ఇక్కడ సాధకుడు కొంత వత్తిడికి గురి అయినా మాస్టరుగారి రక్షణ వెన్నంటే వుంటుందని తెలుస్తుంది.

ఇలా పూర్వకర్మలు రద్దు అవుతూ ఉంటే స్యూలైఫ్ ప్రిన్సిపుల్ వర్కు చేయటం మొదలవుతూ ఉంటుంది. శరీరంలోని అణువులు శుద్ధమయి మెర్రీలైఫ్ కి తగిన అణు నిర్మాణం జరుగుతుంది. పాత డిపాజిట్లు పోయి శుద్ధత ఏర్పడినకొద్దీ కొత్త నర్వస్ సిస్టమ్ డెవలప్ కావటం మొదలవుతుంది. నూతన శక్తి తరంగాలను తన లోపల బయట రేడియేట్ చేయగల ఎనర్జీ సెంటర్స్ ఫార్మ్ అవుతాయి. ఇవి కుండలిని చేతనత్వాన్ని పూర్తి సృహతో తెలుసుకునేందుకు తోడ్పడతాయి.

నిజానికి ప్రేయరుతో పాటు మన దైనందిన జీవనం ఎలా గడిపామన్నది చాలా ముఖ్యం. ప్రేయరు వేరుగా మామూలు జీవనం వేరుగా కాక మాస్టరు స్మృహలో ఎల్లవేళలా ఉండగలగాలి. మన నుండి చుట్టుప్రక్కలకు మంచిని రేడియేట్ చేయగల దివ్య కేంద్రంగా ఉండాలి. వ్యక్తులను బంధుత్వాలను బట్టో, అవసరాలను బట్టో ప్రేమించటం(?) కాకుండా మనందరమూ ఒకే యూనిట్ అన్న యివేర్నెస్ తో ఉండాలి. సృష్టి మొదలైనప్పటినుండి నామ రూపాలకు (వ్యక్తిత్వాలకు, వస్తువులకు) పరిమితమైన మనం ఏ అనంతత్వాన్నించి వచ్చామో దానియందు మేల్కొనాలి. అలా ఉండగా ఉండగా మాస్టరుగారు మన నుండి రిఫ్లెక్ట్ అవుతారు. “మాస్టర్స్ వ్యూ” తో కుండలిని నిండి . . . . .

‘నాథ నన్ను (మమ్ము) నిన్నొనర్చుకోవె’

అన్న బ్రహ్మణ్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారి మాట సత్యమౌతుంది.

. . . . గతసంచిక తరువాయి

మాస్టరుగారు 'తృప్తి' గురించి ఇచ్చిన వాక్యములను మరల ఒక సారి మన ఆలోచనలోనికి తీసుకుందాము.

**No action, No obstacle.**

**The above two states continued is "Thripthi" (తృప్తి)**

**i.e. No 'want' No "Vyapakam" i.e. "cooled"**

**cool = calm; free from excitment ; un-perturbed; relaxed.**

= కోరిక-కోరిక కొరకు వ్యాపకములేని స్థితి; ప్రశాంతమైన స్థితి; ఏవిధముగనూ ఉద్రేకపడని స్థితి; ఎలాంటి వ్యాకులత లేని స్థితి; దీనిని తృప్తి స్థానము అని అన్నారు. ఈ తృప్తి స్థానములో ఒక ప్రమేయము మొదలు అయిన అది ఈ క్రింది విధముగ ఉండును. అట్లు ఉన్న స్థితిని మూడు విధములుగా చెప్పిరి.

1. **This is called "SHYNE" – Not.**

ఇలాంటి స్థితిని ("షైన్ నాట్") **"SHYNE– Not."** అని మాస్టరుగారు అన్నారు. మామూలుగా "షైన్" అనే శబ్ద ఉచ్చారణ గల మాట కు స్పెల్లింగ్ **shine** అనే ఉంటుంది. కానీ మాస్టరుగారు ఇక్కడ **"SHYNE"** అని, **Shain** అని వ్రాసారు. అనగా మాస్టరుగారు ఒకే ఉచ్చారణ ఉండే రెండు మాటలను ఇచ్చారు. ఈ **"SHYNE"** అనే పదమును వారు, వారి **explanation** లోనే కాక శని రెగ్యులేషన్ లో కూడా వాడిరి. అదేవిధముగ **Shain** అనే పదమును మార్స్ రెగ్యులేషన్ లో చాల చోట్ల వాడిరి. వీటి అర్ధమును మనము తెలుసుకొనవలసి ఉన్నది.

**"SHYNE"**

**Shy = throw**

**ne = born**

**Shyne = throw born =** నెట్టుట వలన ఉద్భవించిన

**Not =** సున్న- 0 - ఒక మూసి ఉంచిన ఆవరణ

**"SHYNE" – Not** = 'కూల్' అనే ఆవరణ (ప్రశాంతమైన స్థితి, ఏవిధముగనూ ఉద్రేకపడని స్థితి, ఎలాంటి వ్యాకులత లేని స్థితి)లో "నెట్టుట" లేక "త్రో" వలన అన్ని వైపులా మూసి ఉంచినట్లుగా ఉద్భవించిన ఆవరణ**"SHYNE" – Not** . అనగా పరబ్రహ్మము ఆవరణ ప్రశాంతముగ ఉన్న స్థితిలో పరబ్రహ్మముచే నెట్టబడుట అనే ప్రక్రియ ద్వారా ఒక మూసి ఉంచబడిన ఆవరణ ను **"SHYNE" – Not** అని అంటారు.

**shyne not = a throw to born a man**

**"Shyne not" is a throw of pure specific to give birth to "specific pure".**

**"Shyne not"** అనేది తనలాంటి స్పెసిఫిక్ లను ఉద్భవింపచేయుటకు పరబ్రహ్మము "త్రో" వల్ల ఏర్పడ్డ ఆవరణ.

ఇప్పటికి మనకు అర్ధమయినది ఏమిటంటే పరబ్రహ్మము (ప్యూర్ స్పెసిఫిక్) వేరు ప్యూర్ స్పెసిఫిక్ లో ఏర్పాటు చేయబడ్డ "షైన్ నాట్" వేరు అని. పరబ్రహ్మమునకు పై సంకల్పము కలిగినప్పుడు అది తన సంకల్పము వలన ఏర్పడ్డ "షైన్ నాట్" ఆవరణలో ఆ ఆవరణ పరి శుద్ధమయ్యేవరకు "త్రో" చేయుచునే ఉండును. అట్లు "త్రో" చేయునది తనలోని నిర్మలతను, గంభీరతను, లేక "కూల్" లేక కూల్ తోపాటు తన ఆది సంకల్పమును. అనగా "షైన్ నాట్" అనే ఆవరణలోనికి "త్రో" అనేది ఉంటునే ఉంటుంది. అయితే ఇక్కడ ఇంకొక విషయము వారు వ్రాసినారు. అదియే 'ఇనర్షియా'.

**2. Inertia = Trying no obstacle.**

**Inertia** అనేది ఒక స్తబ్దత లేక గంభీరముతో ఉన్న స్తబ్దత. దీనిని మనము విపులముగ తెలుసుకొనవలయును.

ఒక పదార్ధము విశ్రాంతి లోఉన్నను, లేక ఒక దిశలో చలన స్థితిలో ఉన్నను, తను ఉన్న స్థితిని కాపాడుకొనుటకు బయటి శక్తులను వ్యతిరేకించుటకు, తనలో స్వభావసిద్ధముగ దాగిఉన్న సామర్ధ్యత (లేక) శక్తిని "ఇనర్షియా" అంటారు.

[illegible] ఒక ఆవరణ, ఆ ఆవరణలో ఇమిడిన కొంత పదార్ధము, అన్నగా ఆ ఆవరణలోని పదార్ధమునకు అంచులు ఏర్పడినది. ఆ ఆవరణకు గల అంచులు ఆ ఆవరణను ఒక బిగుమానముతో (టెన్షన్) తో ఉంచును. [illegible] బాహ్య ఆవరణతో వేరుచేయును. [illegible] ఆవరణ. అది కూల్. దానికి గల [illegible] అంతర్ ఆవరణ లో రెండు భాగములు. ఒకటి పరబ్రహ్మము సంకల్పమును కలిగి ఉన్న కూల్ పదార్ధము. ఎలాంటి సంకల్పమును ధరించని కూల్ పదార్ధము. సంకల్పమును ధరించిన పదార్ధమునకు లోపలి భాగములో కూల్, బాహ్య భాగమున కూల్. అందువలన పరబ్రహ్మము సంకల్పమును ధరించిన పదార్ధమును మాస్టరుగారు "కూల్డెన్" అని అన్నారు. ఒక ఇండివిడ్యువల్ తన నిత్య నివాస సత్యలోక ప్రాప్తి కొరకు అవసరమైన నిర్మాణ

పరబ్రహ్మపు సంకల్పము మొదటగా "షైన్ నాట్" అనే ఆవరణ ఏర్పాటు అయినది. ఆ తరువాత దానికి "ఇనర్షియా" ఏర్పడినది. మొదటి సంకల్పము పరబ్రహ్మము [illegible]



సూత్రములను కలిగిన అతి సూక్ష్మ పదార్ధమును "కూల్డెన్" అన్నారు. అనగా పరబ్రహ్మ సంకల్పము కలిగిన పదార్ధమునకు లోపల బయట ఉన్నది పరబ్రహ్మమే. అదే కూల్.

**coolden** అనే పదము ఇంగ్లీష్ లిటరేచర్ లో లేనే లేదు. **coold** అనే పదమునకు **-en** సఫిక్స్ ను తగిలించినారు. **-en** అనే దానికి అర్ధము లోపలా బయటా ఉన్నటువంటిది అని అర్ధము. అనగా **coold** అనేది లోపలా బయటా ఉన్నటువంటిది అని అర్ధము. అనగా మనము పైన చెప్పుకున్న అర్ధము వచ్చును. అనగా పరబ్రహ్మము సంకల్పము కలిగిన (లేక) ఇండివిడ్యువల్ యొక్క పదార్ధము అని అర్ధము.

**3. Shain limit no obstacle in action.**

ఇక్కడ ఇంకొక మాటను వాడినారు. అది **Shain** అనే పదము.

**Shain = sha - in**

**sha** = చక్రవర్తి

**in** = లోపల ఉన్న,

**-in = noun forming indicating a neutral one.**

**Shain** = లోపల ఉన్న చక్రవర్తి (లోపల ఉన్నవాడు) లింగబేధములేని ఒక రూపమును నిర్మాణము చేయు పరబ్రహ్మ తత్వము అయిన బ్రహ్మము.

ఇక్కడ మనము గమనించవలసినది ఏమనగా ఒక ఇండివిడ్యువల్ కు లోపలా బయటా పరబ్రహ్మమే ఉన్నాడు. కానీ లోపల ఉన్న పరబ్రహ్మమును (లేక) చక్రవర్తిని (లేక) పరిపాలకుని మాస్టరుగారి భాషలో **Shain** (బ్రహ్మము)అన్నారు.

**Shain limit** నగా **shain** నుండి **shyne-not** వరకు గల ఆవరణ లక్షణము ఎలాంటిది అనే విషయమును ఇక్కడ ప్రస్థావించినారు.

అది **no obstacle in action** - అనగా ఈ ఆవరణ ఎలాంటి ప్రక్రియకైనను( ఎలాంటి ప్రమేయమునకయినను) ఏవిధమయిన ఆటంకమును పెట్టనటువంటిది. అనగా shain నుండి వచ్చు సూచనలను 'హింట్' అనే ఆవరణ ద్వారా ప్రసరించు విషయములను యదాతథముగ జరుగుటకు ఎలాంటి అభ్యంతరమును పెట్టదు.

**These three states continued is "cooled".**

పైన చెప్పిన **1,2,3** స్థితులు కలిగిన ఒక ఇండివిడ్యువల్ యొక్క అస్థిత్వమును **"cooled"** అన్నారు. అనగా

**1.Shyne not** - ఒక ఇండివిడ్యువల్ ఆవరణ

**2. Inertia** - ఆ ఆవరణ లోని పదార్థపు సామర్థ్యము

**3. Shain** - ఆ ఆవరణ లోని పరబ్రహ్మము (లేక) చక్రవర్తి. నామ రూపమును నిర్మాణము చేయువాడు.

ఈ మూడూ కలిగిన దానిని "కూల్డ్" అన్నారు. అనగా ఒక ఇండివిడ్యువల్ ఆవరణలో రూప నిర్మాణము చేయు చక్రవర్తి, రూప నిర్మాణమునకు అవసరమైన సామర్థ్యము కలిగి అవసరమైన "త్రో"లను చేయు స్థితిలో ఉన్నది. దాని చుట్టూ ఉన్న ఆవరణ తనదాకా వచ్చిన ఏ స్పందననైనా అడ్డుకొనక ఆ స్పందన పనిని కొనసాగించును.

బ్రహ్మం (ఒక ఇండివిడ్యువల్) ఫార్మేషన్‌కు ముందు పరబ్రహ్మం ఒక "కూల్డ్" స్థితి. పరబ్రహ్మం బ్రహ్మం నుండి బ్రహ్మం ద్వారాబ్రహ్మంలోని కూల్డ్ స్టేట్ లో ఉండి పనిచేయును. ఈ ఇండివిడ్యువల్ కు బాహ్యమున పరబ్రహ్మము ఉన్నది.

తరువాయి ...... రాబోవు సంకలో

## మంచితనం

"మంచితనం" అనేదానికి లక్షణం ఏమిటి? మంచివారిని గుర్తించేదెలా?

తాము ఎవరికైనా మేలు చేస్తే ఆ సంగతి ఎవ్వరికీ చెప్పరు. తెలియనివ్వరుకూడా. కుడి చేత్తో చేసిందాన్ని ఎడమచేతికి తెలియకుండా చేస్తారు అని అంటారు. తమకు ఎవరైనా చిన్న ఉపకారము చేసినా, దానిని మహా మేరువుగా భావించి, బహిరంగంగా సంతోషంగా పది మందికి తెలుపుతారు. ఎంత సంపద ఉన్నా నిరాడంబరంగా ఉంటారు.

అంతేకాకుండా ఇతరులగురించి ప్రసంగంచేసే టప్పుడు ఎప్పుడూ తిరస్కారభావంగానీ, అవమానకరమైన పలుకులుగానీ, వారి నోట రావు. పేదలకు దానం చేయకుండా వుండలేరు. సజ్జనులు ఎవరైనా చిన్నపని చేస్తే అది ఇతరులకు ప్రియంగా, న్యాయ సమ్మతంగా వుంటుంది. వారు తమ అంతిమ సమయంలోకూడా ఓర్పును దయను వదలరు.

తమకు ఎంత గడవక పోయినా సరే ఎప్పుడూ అయోగ్యులను యాచించరు. మిన్ను విరిగి మీదపడ్డా ధైర్యాన్ని వదలరు. మహాత్ములపట్లా, జ్ఞానులపట్లా అమితమైన వినయ విధేయతలతో మెలుగుతూ ఉంటారు. ఇది వారికి తప్పక అశిధారా వ్రతమై వుంటుంది. ఇది వారికి సహజలక్షణము కూడాను.

దుర్జనుడికి దూరంగా వుండాలి. వాడు ఎంత విధ్యావంతుడు అయినా సరే. పాము తలమీద విలువైన మణి వుంటుంది. అలాగని దాని దగ్గరగా వెళ్ళం కదా! దానిని చూస్తేనే భయపడతాము. అలాగే దుర్జనుని చూచి కూడా దురంగా వుండి పోవాలి. సజ్జనునితో స్నేహానికి తొందర పడాలి.

పాండవులు అరణ్యవాసానికి వెళ్ళినప్పుడు, అధిక శ్రమపడుతున్న ధర్మరాజును చూచి, ద్రౌపది - నీవు నీ శత్రువులపై చాల ఓర్పు కలిగి ఉ

ంటున్నావు. 'ఇది ఎంత మాత్రం తగదు' అని చెబుతుంది. మృదువుగా ఉండే సమయాలేవో కూడా సూచిస్తుంది.

తగిన సమయంలో మెత్తగాను, కొన్ని సమయములలో కఠినముగాను ఉండాలి. అలా ఉంటేనే ఈ లోకంలో గానీ, పై లోకంలో గాని సుఖపడగలవని ప్రహ్లాదుడు చెప్పినట్లుగ తెలియచేస్తుంది.

చేసిన పొరపాటు పెద్దదైనా, అతడు ఇంతకుముందు ఉపకారము చేసినవాడయితే ఆ అపరాధం క్షమించాల్సి ఉంటుంది. ఒకప్పుడు ఉపకారం చేసినవాడు కాకపోవచ్చు, అలాంటివానిపై కూడా మెత్తగా వ్యవహరిచాల్సి ఉంటుంది.

చేసిన తప్పు బుద్ధిపూర్వకంగా చేసినది కాకపోతే క్షమించాలి. అందరికి అన్నివిషయాలు క్షుణ్ణంగా తెలియవు కదా! కనుక తెలియక చేసిన తప్పులను క్షమించాల్సి ఉంటుంది. అదే తప్పు కనుక మళ్ళీ చేస్తే చిన్న దైనా తప్పక శిక్షించాల్సి ఉంటుంది.

ఏ పని చేయడాని కయినా దేశ కాలాలు పరిశీలించాల్సి ఉంటుంది. వాటితోపాటు తమ బలం కూడా చూసుకోవాల్సి ఉంటుంది. దేశం కాలం అనుకూలంగా లేకపోతే ఏ పని కూడా నెరవేరదు. అపరాధిని శిక్షించేందుకు లోకాభిప్రాయం కూడా గమనించాల్సి ఉంటుంది.

ఇలా మెత్తగా, ఓరిమి పట్టవలసిన సమయమేదో చెప్పి వీటికి వ్యతిరేంగా ఉండేవారిపై కఠినంగా ప్రవర్తించాల్సి ఉంటుంది, అని చెప్పింది ద్రౌపది.

మరో సమయమందు ధర్మరాజు భీక్ష్మపితామహుని ఇలా ప్రశ్నిస్తాడు.

జీవితంలో ప్రతివారికి కష్టాలు ఎప్పుడో ఒకప్పుడు రావచ్చు. ఇష్టమైన బంధువులు దూరం కావచ్చు, సంపదలు తరగి పోవచ్చు, చేతినుండి అధికారం దూరం కావచ్చు అప్పుడు ఎలా ప్రవర్తించాలి?

దానికి భీష్ముడు ఇలా సమాధానం ఇస్తాడు.

కన్నవారు మననుండి దూరం కావచ్చు. అలాగే కట్టుకున్నవారు దూరం కావచ్చు. అయినా ఎంత బాధపడవలసిన పరిస్థితులలోనైనా ధైర్యం అనేది వదలకుండా వుంటే శ్రేయస్సు దానంతట అదే కల్గుతుంది.

ఈ ధైర్యం వల్ల ప్రయోనం ఏమిటి? మళ్ళీ ధర్మరాజు ప్రశ్నిస్తాడు.

ధైర్యం అనేది ఎప్పుడూ వదలకుండా ఉంటే, ముందు ఆరోగ్యం పాడుగాకుండా ఉంటుంది. ఇది అతి ముఖ్యం. ఇంకా శోకం అనేది రాకుండా ఉంటుంది. సుఖం వదలదు. శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడు మళ్ళీ సిరి సంపద వాటంతటి అవే వస్తాయి. అసలు మనిషి జ్ఞానియై సాత్విక వృత్తిలో కనుక ఉంటే, అతనికి ఐశ్వర్యమూ, ధైర్యమూ, చేయవలసిన పని వల్ల నిశ్చయబుద్ధి వాటంతటవే కల్గుతాయి.

కనుక ముందుగా మనకు ఉండవలసినది సాత్విక ప్రవృత్తి. అది ఉంటే ఆత్మ విశ్వాశము, చేయవలసిన పని పట్ల శ్రద్ధ ఏర్పడుతుంది.

తపస్సు చేయని వారికి సుఖం కలుగదు. సుఖం తరువాత దుఃఖం, దుఃఖం తరువాత సుఖం వస్తునే ఉంటాయి. ఎవరికీ అంతులేని సౌఖ్యం అంటూ వుండదు. ప్రజ్ఞ గల పురుషుడు, మంచి మేధావి అయినవాడు, బ్రహ్మవిద్య బాగా తెలిసినవాడు, ప్రపంచం ఎలా పుడుతుంది, ఎలా పోతుంది, ఎరిగినవాడు మాత్రమే పొంగిపోకుండా, కృంగిపోకుండా వుంటాడు. అయితే అతడు తనకు అభించిన సుఖం తృప్తిగా అనుభవిస్తాడు. వచ్చిన దుఃఖాన్ని భరిస్తాడు.

తపస్సు వల్ల జ్ఞానం, జ్ఞానం వల్ల బ్రహ్మజ్ఞానం అభిస్తుంది. తపస్సుకు అసాధ్యం అనేది ఏదీలేదు.

# Symbols - Explanation

ట్రయాంగిల్

. . . . గతసంచిక తరువాయి

మానవ రూపమును లేక సృష్టిలోని ప్రతి అస్థిత్వమును ఒక ట్రయాంగిల్ గా పరిశీలించవచ్చును.




A - శీర్ష్యభాగము-పరబ్రహ్మ స్థానము
AB - దైవీయ మార్గము
AC - విశ్వ గతి (అవ్యక్తం)
BC- వ్యక్త విశ్వము

**A** అనేది పరబ్రహ్మ లోని బిగిన్ స్థానము. విశ్వములోని ఇండివిడ్యువల్ కు బిగిన్ స్థానము లేక విశ్వమునకు బిగిన్ స్థానము. **AB** అనే మార్గము పరబ్రహ్మము నుండి విశ్వము వరకు గల 'అదృశ్య' లేక 'దైవీయ' లేక 'రూపరహిత' శక్తి మార్గము. **AC** అనే మార్గము పరబ్రహ్మమునుండి అవ్యక్త విశ్వ గతి మార్గము(**Cosmic memorandum**). **BC** వ్యక్త ఆవరణ. అనగా పరబ్రహ్మమునుండి దృశ్య, అదృశ్యములు సరాసరి అనుసంధానమై ఉన్నవి. ఒక రూపమును **BC** అనే హారిజాంటల్ లైన్ ద్వారా సూచించినచో అందు రూప, అరూపములు ఉన్నవి. మనము ఒక స్థూల స్థితిని **C** అనే బిందువుగా గ్రహించిన అది తన అరూప స్థితి కేంద్రము అయిన **B** తో అనుసంధానమై ఉంటుంది. ఈ అరూప ఆవరణ కేంద్రము **A** అనే పరబ్రహ్మ ఆవరణలోని బిగన్ (లేక బిందు) స్థితితో అనుసంధానమై ఉంటుంది. ఆవిధముగ ఒక రూప స్థితి అయిన విశ్వము పరబ్రహ్మముతో

గల అనుసంధానమును ఒక త్రిభుజముగ చూడవచ్చును.

అదే విధముగ విశ్వములోని ఒక ఇండివిడ్యువల్‌ను కూడా ఒక త్రిభుజముగ ఊహించుకొనవచ్చును. ఒక ఇండివిడ్యువల్ యొక్క ఆది స్థితి **(A)** ఆది పరబ్రహ్మ ఆవరణలో ఇండివిడ్యువల్ యొక్క బిందు స్థితి. ఆ బిందు స్థితి క్రమముగ అన్‌మానిఫెస్టెడ్ లెవెల్స్ లో ఉన్న స్థితి దైవీయ స్థితిగాను, దాని కేంద్రమును **B** గాను, ఆ దైవీయ స్థితి క్రమముగా వ్యక్తమయ్యే స్థితి యొక్క కేంద్రమును **C** గాను ఊహించుకొనిన ఒక మానవ అస్థిత్వము యొక్క విశ్వగతి, మరియు విశ్వాంతర్గతి ని ఒక త్రిభుజముగా గుర్తించ గలము.

విశ్వము యొక్క మొదలు గానీ, ఇండివిడ్యువల్ యొక్క మొదలు గానీ పరబ్రహ్మము ఆవరణలోనే ఉన్నది. అందువలననే పాయింట్ ఫార్మేషన్ అనేది విశ్వావరణయందు లేదు.

ఈ త్రిభజములోని ప్రతి లైన్ నిజమునకు ఒక సర్క్యులర్ ఆవరణ. ఆ సర్క్యులర్ ఆవరణ ఒక ప్లేన్‌గ ఉండును. ఆ ప్లేన్ యొక్క అంచునుండి చూచిన అది ఒక లైన్ గానే కనబడును. ఒక లైన్ ఉబ్బిన అది ఒక ప్లేన్ లో సర్కిల్ అగును.

మొదటి లైన్ AB అనేది పరబ్రహ్మనుండి దైవీయ స్థితి వరకు ప్రొలాంగ్ అయిన లైన్. దైవీయ ఆవరణలో ఆ ప్రొలాంగ్ లైన్ ఉబ్బిన అది ఒక సర్కిల్ అగును.

అదేవిధముగ BC అనే లైన్ దైవీయ ఆవరణ నుండి విశ్వ ఆవరణలోనికి ప్రొలాంగ్ అయిన లైన్. అది విశ్వములో ఉబ్బిన ఒక ఇండివిడ్యువల్ అగును.

అది ప్రొలాంగ్ అయినప్పుడు ఒక లైన్‌గా సూచించబడును. అది ఉబ్బినప్పుడు ఒక సర్కిల్‌గా సూచించబడును. ఈ సర్కిల్ అనేది ఒక లిమిట్. ఆ లిమిట్ నందు దాని కార్య కారణ విధానము ఇమిడి ఉన్నది.

ఇక మరల త్రిభుజమునకు వచ్చిన BC అనేది విశ్వ ఆవరనలో ఒక అస్థిత్వపు ఆవరణ (సర్కిల్ గా మనము గమనించాలి).

ఇక విశ్వములోని ఒక స్థూల అస్థిత్వము యొక్క వ్యక్త, అవ్యక్త స్థితులను మనము ఒక త్రిభుజముగా ఈ క్రిందివిధముగ చూడవచ్చును.

స్థూల అస్థిత్వము కండెన్స్ అగుటకు ముందు స్థితి యాస్ట్రల్ (సూక్ష్మ) ఫీల్డ్. యాస్ట్రల్ ఫీల్డ్ లో ప్రొలాంగ్ అయిన ఒక అస్థిత్వము ఒక ఆవరణగా ఏర్పడును. ఆ ఆవరణ యొక్క కేంద్రము A . అది, (ఆ ఆవరణ) క్రమముగ ఘనీభవించి (కుంచించుకొని) B అనే స్థితికి చేరును. ఆ B అనేది స్థూల విశ్వములోని ఆ అస్థిత్వపు స్థూల కుండలిని. అది ఒక ఆవరణను తన వివిధ సమీకరణముల ద్వారా ఏర్పరచుకొనును. ఆ ఆవరణయే ఆ స్థూలము యొక్క రాశి చక్రము. ఆ రాశి చక్రములోని వివిధ స్థితుల విశ్వాంతర్గత గతి సూచికయే AC.

ఆ విశ్వగతి పూర్తి అయిన కొద్దీ BC ఆవరణ క్రమముగా కుంచించుకొని తన మూలము అయిన A  చేరును. ఆవిధముగ BC అనే ఆవరణకు అప్లిఫ్ట్మెంట్ జరుగును. ఇదే విషయమును ఇంకొక విధముగా కూడా మనము చూడ వచ్చును. ఆ వివరణ ఈ క్రిందివిధముగా. . . .




XY : యాస్ట్రల్ ఆవరణ

XZ : యాస్ట్రల్ ఆవరణలో అరూప

YZ : స్థూల అస్థిత్వ గతి

Z  అనేది త్రిభుజము యొక్క కోణ భాగము. ఈ కోణభాగము త్రిభుజమునకు పైన చూపిన అది ఇండివిడ్యువల్ గమ్యస్థానము (పరబ్రహ్మ స్థానము). అదే కోణమును క్రింద చూపిన అది స్థూల విశ్వములో దాని అస్థిత్వ ఆవరణ కేంద్రము (లేక కుండలిని).

మిగతా . . . . . రాబోవు సంచికలో

# మాస్టర్ యం.బి.యస్. గారి లేఖలు
# యోగ విషయములు

శ్రీ కె. సీతాపతిరావు గారి లేఖలనుండి సంగ్రహితము.

లెటర్ డేటెడ్ **8-4-1952:**

'ట్రిక్' లేక మాయ - దీని ప్రభావం శక్తివంతమైనది. అందువలననే మానవుడు జన్మల అనుబంధాన్ని స్మృతి పరంపరలను తరువాత జన్మలో జ్ఞప్తి యందుంచుకోలేక పోతున్నాడు. మానవ రూపంలో ఇలాంటి ఏర్పాటు ఇంకా జరుగలేదు. అది మన యోగం వల్లనే సాధ్యం అవుతుంది. కొన్ని విషయాలు చెప్పవీలుకాదు. అవి అనుభవపూర్వకంగా తెలుసుకొనవలసిందే! అంతేకాదు. ఒక సాధకుడు ఒక నిర్ణీతమైన స్థితికి రాకముందే కొన్ని విషయాలు, కొంతవరకైనా సరే వివరించటం వల్ల **(explain)** ప్రమాదము **(danger)** ఉన్నది. ఆ స్థితి ఏమిటో ఇప్పుడు పైన వివరించాను గదా! మనసు చాలా తమాషాలు చేస్తుంటుంది.

ఆత్మానుభూతి **(Realisation of self) - C.M.**ను (సెంటర్ మేన్) తనలో చూచుకొనుట - తాను **C.M.** ఒకరే అను అనుభూతిని కలిగియుండుట. **C.M.** అంటే పాంచభౌతిక శరీరము అనే తొడుగు ధరించిన సత్యమే **(Truth)** అని గ్రహించుట. అయితే **C.M.** ఎల్లప్పుడు **higher consciousness** (మాస్టర్ తత్త్వము)తో ఉంటాడనే నిర్ణయానికి రావద్దు. ఎందుకంటే **C.M.** ద్వారా యోగ సిద్ధి నెరవేరవలసి ఉన్నది. కనుక ఈ **higher consciousness** తాత్కాలికంగా నిలుపు చేయబడుతూ ఉంటుంది. **(through C.M. the aim of yoga is to be worked out still and be established on earth and so fundamentally ths higher consciousness is to be with-held temporarily) C.M.** సామాన్య మానవుని వలెనే వ్యవహరించవలసి ఉంటుంది. ఇది చాలా ముఖ్యం. ఎందుకనే విషయం తరువాత చెప్పుకుందాము. దయాళువయిన ఒంగోలు మాస్టరుగారి టైమ్ లో తన్ను తాను తెలుసుకొనుట, **(Realisation)** తానే బ్రహ్మ స్వరూపమని అనుభవపూర్వకముగా తెలుసుకొనుట - అనే ఈ రెండు **(stages)** స్థితులలో మొదటి **stage** పూర్తి అయినది. ఇప్పుడు రెండవ స్టేజి వర్కౌట్ కావలసి ఉన్నది. అందుచే **C.M.** (ఆత్మానుభూతి పొందిన స్థితి) కేంద్రము **(center)** గను, సాధకులునూ (వృత్త పరిధిపై బిందువులు) ఈ స్థితికి చేరవలసి యున్నది.

సెంటర్ (center) - సర్కంఫరెన్స్ (circumference), కేంద్రము-పరిధి కలిసి ఒక ఆధారముగ (Base) ఏర్పడి సత్యము Truth work భూమిపై పనిచేయవలసి ఉన్నది. అనగా ప్రాక్టికల్‌గా నిరూపించుట revealisation కూడా సృష్టిలో జరుగవలసి ఉన్నది. దీనికి సంబంధించిన సిద్ధాంతము (Theory) చాలా ఉన్నది. ఇప్పుడు దానిగురించి మనసు పాడు చేసుకోవద్దు (donot worry about it now).

"C.M. ను **realise** చేసుకుంటే సాధకుడు తనకు తానుగ తనలోని ఆత్మ (self) యొక్క కేంద్రమును తెలుసుకొనుట" అనే అభిప్రాయము సరికాదు. మన యోగము ప్రకారము ప్రస్తుత సృష్టిలో కేంద్రము అనేది లేదు. అసలు సృష్టి లోనే ఇది లేదు. ఒక సాధకునిలో కుండలిని బోర్ (తొలచుట) చేయబడి మాస్టరుగారి శక్తి (Energy) లేక (Grace) కరుణ కుండలినిలో ప్రవేశ పెట్టబడినప్పుడే, అతనిలో కేంద్రము **center** ఏర్పడినట్లు. తన్ను తాను తెలుసుకొనుట (Realisation) అంటే - అలా తన కుండలినిలో నిక్షిప్తమైన శక్తి (మాస్టరుగారిని లేదా వారి తేజస్సు)ని సరిగా అనుభవపూర్వకముగ తెలిసికొని, తాను తన కుండలినిలో కేంద్రీకృతమైన Energy (శక్తి) లేక దివ్య తేజోకళిక (Spark devine) ఒకటే నని (one identity) తెలుసుకొనటమే! ఈ సారూప్యమును బాహ్యంగా ప్రదర్శనా పూర్వకంగా ప్రకటించట మనేది 'ఎరుకపరచుట' (Revealisation). The proper realisation of that Deposited Energy (being 'M' him self ) and that he ( individual member ) and that "Center Energy " or "Spark devine" are one identity is what is called realisation and demonstrating this identity is revealisation.

ఈ మహా చైతన్య శక్తిని(Dynamic Energy) / కేంద్రమును / తేజోకళికను (Spark) చూడగలగటం స్వస్వరూపానుభూతి (realisation) దీనికొరకు సాధకుని తగిన విధముగా తయారు చేయవలసి ఉంటుంది. (Proper fitting is to be given) ఈవిధముగా కుండలినిలో దివ్యతేజోకళిక(Spark) ను ప్రవేశ పెట్టటమనేదే "ఇనీషియేషన్". ఒక సాధకునికి ఎప్పుడు ఇలా యినీషియేషన్ జరిగింది అనే విషయం, మాస్టరుగారికి (C.M).యొక్క హయ్యర్ సెల్ఫ్‌కు) తరచుగా, మాస్టరుగారి లోయర్

సెల్ఫ్ (lower self) అయిన C.M. కు మాత్రమే తెలిసి ఉంటుంది. అత్యున్నతమైన ఈ స్థితిని చేరుటకు జరిగే సాధనలో అతి ఆత్రత వల్ల ప్రయోజనము లేదు. కనుక సాధకుడు తనలో మాస్టరు గారు (C.M.) ఉన్నాడని భావించటమే అత్యున్నతమైన సాధనా సరళి. ఇలా చేయటం సాధకునికి మిక్కిలి ప్రయోజనకారి. నీ హృదయం నిర్మలంగా ఉంచుకొని, నీ హృదయ ద్వారాలను మాస్టరుగారికి / CM కు ప్రేమాభిమానాలతో తెరచి ఉంచు. మాస్టరుగారి యందు అలాంటి భావన కలిగి ఉంటే అది అనేక అద్భుతములు జరిగేటట్లు చేస్తుంది.

మాస్టరుగారు ఎల్లప్పుడు పై (higher levels)నుండి క్రిందికి భూమికి దిగి వచ్చే నూతన ప్రాణ శక్తిని new life force నిగ్రహించి ఇతరులకు పంచి ఇవ్వటానికి (Distribution) వారి దృష్టిలో అన్ని విధాలా అర్హుడయిన ఒక భౌతిక రూపాన్ని (వ్యక్తిని) ఎన్నుకుంటాడు. ఇది నూతన యోగం. గ్రేస్, ప్రాణశక్తి అనేది దివ్యశక్తి (Devine Energy ) కనుక ఇలా ఎన్నుకొనబడే వ్యక్తి మాస్టరుగారి ప్లాను కొరకు, వారిచే తగిన విధంగా 'దెవలప్' చేయబడి అత్యున్నతమైన అగ్రగణ్యుడైన వానిగా ఉంటాడు. స్థూలశరీరంలో జరిగే వర్కింగును గురించి- నారూపాన్ని ఫిజికల్‌గా చూడగలగటం , ఇంకా ఇలాంటి అనుభూతులు - సరే మాస్టరుగారే చెప్పారు గదోయి "నేను ఎల్లప్పుడు నీలోనే ఉన్నాను" అని. మొత్తంమీద మానవజాతి దాని మనుగడ - "ఎదురు చూస్తూ ఉండు. గమనిస్తూ ఉండు, ఆశాజీవిగా ఉండు" (wait see hope) అని క్లుప్తంగా చెప్పవచ్చు. నేను ఇంకొక విషయము కూడా చెపుతాను " నీకు (మనకు) మాస్టరుగారి ఆశీస్సులున్నవి. మాస్టరుగారి కరుణ Grace ఇప్పుడు నిస్సందేహంగా భౌతిక క్షేత్రం (practical physical field) లో వర్కు చేస్తున్నది.

మిగతా ..... రాబోవు సంచికలో

# మిత్ర వాక్యములు

■ ఇంద్రియ సౌఖ్యమునందనేక లోపములు కలవు. నానావిధ పాపములు, బాధలు, దౌర్బల్యములు, అనురాగములు, స్వాతంత్ర్య హీనమగు మానసికత్వము, చిత్త బలహీనత, ఘోరమగు పెనుగులాటలు, ప్రయాసలు, చెడు అభ్యాసములు, తృష్ణలు, వాంచాభివృద్ధి మానసిక వ్యాకులత మొదలుగా గల అనర్థములకు కామ సౌఖ్యము మూల కందము. ఇట్టి వాటిని గమనికతో సమాజ సౌఖ్య భంగము కలుగకుండ జాగరూకతతో చేయవలయును.

■ అనురాగము, వలపు, ఆర్ద్రహృదయత, గౌరవము, కానుకలు మొదలగా గల బంధములచే (శృంఖలములచే) మాయాదేవి వలన జనులందరును బంధితులగుచున్నారు. యివియన్నియు మాయాదేవియొక్క అవ్యక్తమగు చమత్కార సూక్ష్మచర్యలు. ప్రతి మానవుడును తానొకనిని ప్రేమింపవలయుననియు, తానితరులచే తనవలే ప్రేమింపబడవలయుననియు ఇతరులు తనయెడల గౌరవ భావమును చూపుచుండవ లయుననియు తాను పరులపై అధికారమును చలాయించుచుండవలయుననియు యిచ్ఛగించు చుండును. ఇవన్నియు మనుజుల స్వభావములు. మానవుని వలపు వృక్ష చ్ఛాయవలె సదా మార్పుచెందుచుండును. మానవుని వలపు కపటమై యుండును.

■ ప్రపంచమునందు ప్రతి విషయమును నాశ సహితముగను, వలపును, గౌరవమును విషతుల్యముగ పరిగణింపుము. వీటియెడల విముఖుడవై యుండుము. అల్ప భాషివై మౌనముగ నుండుము. ఇతరులతోడ చేరియుండుటను మానుము. ఏకాంతవాశివై నీ హృదయము నందే ఆత్మానందము ననుభవింపుము. నీవు అంతర్ముఖుడవై ఉండగలిగినపుడు నీకితర సహవాసమనవసరము.

■ ఒక పెద్ద వ్రణమును మందునీళ్ళచేత కడిగి దానిపైన బోరిక్ భస్మము వేసి కట్టుకట్టెదరు. అదే రీతిని ఈ శరీరము సైతము ఒక పెద్ద వ్రణము. అది ప్రతి దినము కడుగబడుచుండును. పిమ్మట దీనిలోనికి భోజన పదార్ధములు వేయబడును. ఇదియే దీనికి తైలము. అటుపిమ్మట దీనికి గుడ్డ కట్టెదరు. ఈ శరీరమనునది ఎల్లప్పుడును రసిక స్రవించుచుండెడు ఒక పెద్ద వ్రణమని సాధువులు భావింతురు. కానీ ప్రాపంచిక వ్యామోహము కలవారు, మోహావేశులై అల్పమగు ఈ శరీరమును పూజించుచున్నారు.

■ కేవలము జీవమును, జీవముతో కూడిన శరీరమును పట్టుకొని ప్రేలాడకుము. నీ అంతరముగ గల స్వయం శక్తి నాశ్రయింపుము. నీ భయకారణము లన్నియును నశించిపోవును.

■ దప్పిచే పరితపించువాడు మాత్రమే నీరు త్రాగును. ఆకలిచే బాధపడువాడు మాత్రమే భుజించును. అదేరీతిని ఆధ్యాత్మిక తృష్ణ గల మానవుడు నిత్యత్వమను అమృతమును గ్రోలును.

■ ప్రతి వ్యక్తికి గురువుండి తీరవలయును. ఆధ్యాత్మికమార్గము అనేక అంతరాయములచే నిండి ఉన్నది. ఆధ్యాత్మిక ఆపేక్షకులనందరిని గురువుగారు సురక్షితముగ నడపించుకొని పోవుచు సర్వవిధాంతరాయములను, చిక్కులను తొలగించుచుండును.

■ గురువునకును, ఈశ్వరునకును, బ్రహ్మమునకును, సత్యమునకును, భగవంతునకును భేదములేదు.

■ శ్రద్ధాసక్తుడవై గురుసేవలోనుండుము. నీచేతనైనన్నివిధముల వారిని సంతోషపరుపుము. గురుదేవుడే నీలో ఉండి నిన్ను నడిపించు చున్నాడను భావముతో నుండుము.

సేకరణ సవరణ: జె.నారాయణమూర్తి

# M.T.A.Letters
# Letter No:13

. . . . గతసంచిక తరువాయి

Record permanent : శాశ్వతముగ ఉండునట్లు లిఖింపబడిన విషయములు

chief portion : ముఖ్యభాగము

**3/105/1 :** ఇంతకు క్రితము ఇవ్వబడిన నిర్మాణ సూత్ర విషయములు ఫ్రండ్స్ సొసైటీ ఈ రెండూ ఎన్నటికినీ, ఎప్పటికినీ, శాశ్వతముగ, సంతోషముగ, శుభప్రదముగ ఉండాలి. నేను గంభీరముగ సత్య ప్రమాణముగ చెప్పుచున్నాను, ఈ భాగములు ఐకమత్యముతో ఏకీ భావముతో మీ రాబోవు ఉపయోగముల కొరకు, పుస్తకములో వ్రాయబడ్డవి - ఎందుకంటే ఈ సొసైటీ పొందిన నిర్మాణసూత్రములు చాలావరకు సంతోషము నివ్వగల పనిని కలుగజేయునవిగ నున్నవి. అందువలన నేను వాటికి సాధన రూపమునిచ్చితిని. వాటి ద్వారా ప్రశాంతముగ సహ అనుభూతితో ఆధ్యాత్మిక ఉన్నత స్థాయిలను పొందవచ్చును. ఎందువల్లనంటే వారు (టీచరు మరియు విద్యార్థి) అలాంటి ఉద్దేశ్యముతో వారి భావములను నాలో ప్రవేశ పెట్టిరి. వాటిని పొందుటకు ఆతురతతో వారు ఉన్నారు. శాస్త్రీయ జ్ఞానము, స్థూల గ్రాహ్య స్థితులను ఉపయోగించి నా నుండి వారు ఆ విధమయిన సూచనలను పొందగోరుచున్నారు. రెండు దయగల హృదయములు నన్ను అడిగిన మీదట, సొసైటీ లోని సభ్యులు అడుగుట చేత నేను వారికి ఆ సూచనలను ఇచ్చునట్లుగ వారి ప్రశ్నలు ఉన్నవి. ఈ సొసైటీని పై స్థాయికి తీసుకొని పోగలను. అందు నిమిత్తం వాళ్ళకు ఎలాంటి వ్యాకులత అవసరము లేదు. మీ సొసైటీ ఖచ్చితముగ ఎలాంటి అనుమాన భావములు లేకుండా సంతోషముగ ఉంటుంది.

**4/106/1 :**

(Playmate = a companian in play

= a game between the winners of other compitition

ఈ విశ్వ పరిణామ క్రమము జీవులకు సంతోషము నివ్వగల పని (Play) నిమిత్తం నిర్ణయింప బడినది. ఇదియే భగవత్ క్రీడ లేక లీల. ఈ క్రీడలో ఇంతవరకు సంతోషమును పొందలేక పోయిరి. పొందిన సంతోషము తాత్కాలిక మైనది మాత్రమే. నిత్యమైనది కాదు. ఈ నూతన యోగము అట్టి సంతోషమునిచ్చు నిమిత్తం నూతన క్రీడను మొదలిడినది. ఈ రెంటిలో అత్యున్నత స్థాయికి చేరిన వారి మధ్య ఏర్పడిన ఏక ఫలాపేక్షచే జరుగు ప్రయత్నములో నున్నవారిని Playmates అంటారు. ఈ ఆటగాండ్ర భక్తి శ్రద్ధ నాకు ప్రీతిని కలుగజేసినది. ఈ రెండూ ఉండటము నాకు సంతోషం. సొసైటీ గురించి, దాని ద్వారా ఫలితములను పొందు వారి గురించి నాకు ఆనందముగ నున్నది. ఆ ఫలితములు వారికి ఆనందమును నిరంతరము కలుగజేసి తుదకు నిశ్చితమైన, జయ ప్రదమైన పూర్ణ సిద్ధి నిశ్చయముగ కలుగును.

## M.T.A.Letters
## Letter No:14

**11-30 పి.యమ్.** **కుంభకోణం** **16-6-1910**

**1/106/2 :** నా ధర్మము ప్రకారము అంతిమముగ మీకొరకు నేను ఇవ్వబోవు నా నిర్మాణ సూత్రములు, సాధన సంబంధ వాదము ( థియరీ ఆఫ్ ప్రాక్టీస్) నకు సంబంధించిన సమాచారము మీకు త్రోవచూపుటకు, అనుసరించుటకు, మీ సొసైటీకి ఉపయోగ పెట్టుటకు మీ మేధోపరిజ్ఞాన అభివృద్ధికి, మీ సొసైటీ ఆధ్యాత్మిక స్థాయి పెంపుదలకు, అత్యంత నూతన శైలిలో, సమకాలీన పద్ధతులతో ఎన్నదగినవిగా నుండును.

**2/107/1 :** దివ్య గ్రంథమునుండి సవరించి ఇచ్చిన నూతన నిర్మాణ సూత్రములను, ఈ ఫ్రండ్స్ సొసైటీ మాత్రమే సాధన చేసి, సూచింపబడిన సూచనలను, వాటి క్రియా విధానములను అమలు పరచుచూ అతి ముఖ్యమైన ఋజువులను పొందుచున్నది.

**3/107/2 :** మీకు మార్గదర్శకము కొరకు నా నిర్మాణ సూత్రములు ఈ క్రింద ఉదహరించిన విధముగా ఫ్రండ్స్ సొసైటీ అనుసరించుటకు, మీకు ఇచ్చుచున్నాను.

(ఇవి న్యూ డైరెక్ట్ లైన్ సాధకుల మార్గ దర్శకములుగా ఇవ్వబడినవి. సామాన్య ఆధ్యాత్మికత అనుసరించు వారి కొరకు కాదు. ఇక్కడ చెప్పిన విషయములు అన్నియు ఆ యా ప్లేన్స్‌లో జరుగు విషయములు.

ఇండివిడ్యువల్ ప్లేన్ = వ్యక్తికి సంబంధించిన దేశము

వ్యక్తి అనగా దేహము. ఒక హద్దులతో కూడిన ఆవరణ)

I . బుద్ధిక్

II. మెంటల్

III. యాస్ట్రల్

IV. స్పిరిచ్యువల్ నిర్వాణిక్

V . పరనిర్వాణిక్

VI .మహాపరనిర్వాణిక్

**4/108/1 :** I . బుద్ధిక్ ప్లేన్ (బుద్ధిక్ ఆవరణ) అనేది మీ సలహాలను స్వేచ్ఛకు అనుకూలమైన ఆవరణకు సున్నితముగ చేర్చును. ఆ ఆవరణ నుండి సిస్టమ్ ఉన్నతి కొరకు, టెండర్ సిస్టమ్ లోని గొలుసు కట్టులాంటి అనుసంధాన పరంపర శరీర క్రియలను చేయును.

**5/108/2 :** II. మెంటల్ ప్లేన్ అనేది మీ మానసిక స్థితిని వివేకము, బుద్ధి కుశలతలలో మార్పు చెందునట్లుగ చేయును. ఆ వివేకము తన స్వభావమునకు తగిన విధముగా పరిజ్ఞానమును మార్పు చేసి ఆకస్మికముగ వెలువడిన భావములుగ మారునట్లు చేయును. ఆ భావములకు శబ్దోచ్చారణ కలుగజేయుటకు ఆ భావములను తనలోని ధ్వనులను తెలిపెడి పొరలకు అందించును. ఆ పొరలు సహస్రార అనే మహా సముద్రమునకు అనుసంధానమై ఉన్నవి. ఆ మహా సముద్రము సకల మానవకోటియందు ప్రేమతో ఉన్నది. కాల ప్రమాణములు సూత్రీకరించినట్లుగ (అనగా సెకనులు నిముషములకు, నిముషములు గంటలకు, గంటలు రోజులకు, రోజులు సంవత్సరములకు, . . . ఆవిధముగా) విశ్వావరణ నుండి మానవ నిర్మాణము వరకు మహాపరనిర్వాణా ద్వారా పొరలు పొరలుగా ధ్వని తరంగ పొరలు అమరిక కలిగి ఉన్నవి. (అనగా మానవుని మెంటల్ ప్లేన్ విశ్వము యొక్క మహాపరనిర్వాణా వరకు పొరలు పొరలుగ అనుసంధానమైనదని యం.టి.ఎ. గారు చెప్పుచున్నారు.)

**6/109/1 :** III. యాస్ట్రల్ ప్లేన్ : (ఒక మానవ ప్రజ్ఞ యాస్ట్రల్ ప్లేన్ కు వెళ్ళవలయు ననిన శరీర ధర్మములు యాస్ట్రల్ శరీరము విడిపోవుటకు ఒప్పుకొని, యాస్ట్రల్ శరీరము విడిపోవుచున్నట్లుగ మనోదృష్టికి తెలిపిననే గానీ విడిపోదు). యాస్ట్రల్ శరీరము విడిపోవుటకు మనో, బుద్ధిలెవెల్స్ ఆ పని నిమిత్తం నియమిత నిర్మాణ సూత్రముల వ్యవహారమును అమర్చిన తరువాతనే అతను ఇంకొక ప్లేన్ లోకి వెళ్ళగలుగును. ( అనగా స్థూల శరీరముతో యాస్ట్రల్ శరీరము మరియు ~~ఈథరిక్~~ శరీరములు మమేకమై ఉంటవి. అలాంటి పరిస్థితులలో మిగతా రెంటినీ వదలి యాస్ట్రల్

ఆవరణలోనికి గానీ మరి ఏయితర ఆవరణ లోనికైనా యాస్ట్రల్ శరీరము వెళ్ళ వలయుననిన, (బుద్ధిక్ ప్లేన్ గానీ, మెంటల్ ప్లేన్ గానీ యాస్ట్రల్ ప్లేన్ కంటే సూక్ష్మమైనవి.) యాస్ట్రల్ స్థూల శరీరమును నడిపించుచున్నట్లుగ బుద్ధిక్ గానీ మెంటల్ గానీ స్థూల శరీర బాధ్యతలను చేపట్టునట్లుగ అవసరమైన అనుసంధానములను ఏర్పరచిన గానీ యాస్ట్రల్ సెపరేషన్ కు అవకాశము లేదని తెలియుచున్నది.)

**7/109/2 :** IV. స్పిరిచ్యువల్ ప్లేన్ : మన సిస్టమ్ ను ఒక క్రమ బద్ధముగ నడపగలిగినటువంటిది స్పిరిచ్యువల్ ప్లేన్(బాడీ కాదు). స్పిరుచ్యువల్ ప్లేన్ క్రమబద్ధముగ పనిచేసి, గ్రహించు స్థితి consciousness ని లేకుండా చేసి విశ్రాంతి నిస్తుంది. ఆ విశ్రాంతిలో నిజములను కలలుగ కనుట జరుగును. లేక నిద్ర స్థాయికి తీసుకొని పోవును. విశ్రాంతి స్థితికి వెళ్ళిన వారికి ఏకాగ్రత కలిగించు సున్నితమైన, సుఖకరమైన నిర్మాణసూత్రముల వలన ఏకాగ్రత కలిగి విజన్స్(దృశ్యములు) అనుభవమునకు వచ్చును. ఆ నిర్మాణ సూత్రముల వలన ఆ స్థాయిని దాటినవారు (విజన్స్ పొందుట అనే స్థాయిని దాటినవారు నిర్మాణ సూత్రముల పరిణతితో ఇతరుల శరీరములకునూ ఆ విజన్స్ పొందు స్థాయిని ఇవ్వగలరు. ఈ స్థాయి వలన వారు మెమరీ స్థాయికి వెళ్ళి అక్కడ గల రెండు విషయములలో (అనగా మెమరీ, మెమొరాండమ్ లేక ఆత్మ మరియు శరీరము, లేక ఆత్మ, ఆత్మావరణ) గుణించగల స్థితి కలుగగనే, ఈ నిర్మాణ సూత్రములు మరియు అతి సున్నిత నిర్మాణ సూత్రములు మరల అతనిని శరీరబద్ధుని చేయుటకు, కుదుపు (జర్క్) వచ్చునట్లుగజేసి, సాధారణ స్థితికి చేర్చును. ( జర్క్ రాకుండా అదే స్థాయితో ఉన్న ఆత్మకు శరీరమునకు గల సంబంధము తెగిపోవును.) ఈ పని మనకు తెలియకుండా సున్నితముగా, ప్రశాంతముగ, అతి సూక్ష్మ అనుకంపన

విధానముతో(సూక్ష్మ నాడులు స్పందించిన, స్థూల నాడులు అనుకంపించు విధము - సింపథెటిక్ వర్కింగ్) ఆ రెంటినీ (స్పిరిచ్యువల్ -టెండర్ సిస్టమ్‌లను, హయ్యర్ - లోయర్ లను) అనుసంధాన పరచును. నాడులలో మార్పు కలుగజేయు పద్ధతి ద్వారా ఏక కాలములో ఈ విధానము అమలు జరుగును. నాడీ క్రియా విధానముతో సిస్టమ్‌ను ఉన్నత పరచుటకు అవసరమైన పరిహార మార్గమును ఈ పని చేయు విభాగము(స్పిరిచ్యువల్ ప్లేన్) లోని నాడులు చేయును. (నాడులు అనగా ఆకార స్థితికి ఘనీభవించని విశాల ఆవరణలు. ఇవి దేశములోని భాగములు. నరములు ఘనీభవించినవి. ఇవి దేహములోని భాగములు). సిస్టమ్ ను ఉన్నత పరచుట అనగా ఔదార్యముగల హృదయపు శ్రమతో కూడిన అనేక క్రియావిధానముల పని. ఇవి అన్నియు అనుకంప విధానముతోజరుగ వలసి ఉన్నది. ఇవి అన్నియు హృదయ స్థానములో జరుగుటకు ప్రతి వ్యక్తి తనలో తను విచారించుకొని తను ఒక నియమమును నియమము తప్పకుండా , సమయపాలన అనే యోగ్యతతో, ప్రశాంత పద్ధతులతో, సాధు వర్తనతో, మహనీయమైన, గౌరవమైన, గంభీరమైన విధానముతో, దయగల హృదయముతో, బుద్ధికుశలతతో, గ్రహించు శక్తితో, నిర్మాణ సూత్రముల దృష్టాంతముతో, ఈ సున్నిత నిర్మాణ సూత్రములను తన గ్రాహ్య స్థితిని, జ్ఞానమును, అంతర్జ్ఞానముతో ఇప్పటివరకు తెలియని భావములతో ఉన్నత పరచు కొనవచ్చును.

(foot ball bladder - ఫుట్ బాల్ బ్లాడర్ = ఫుట్ బాల్ (కాలితో ఆడు ఆట లోని బంతి)ను లైట్ గా ఉంచుటకు దానిలోపల ఒక గాలి సంచి (బ్లాడర్) ఉండును. దానిని నిండుగా గాలితో నింపిన గాని ఆడుకొనుటకు పనికిరాదు. మాస్టరుగారు **4/106/1** లో ఈ ఆధ్యాత్మిక వ్యవసాయమును (కృషి) ఆనందము కొరకు ఆడుట అనిరి. ఈ ఆట ఆడవలయునన్న టెండర్ సిస్టమ్ టైట్ గా ఉండవలయును. అందులకు టెండర్ సిస్టమ్ లోపల గల ఫైనర్ సిస్టమ్ ప్రాణ శక్తితో టైట్ గా ఉండవలయును. అందులకు

ఆధ్యాత్మిక సాధన చేయుప్రతివాడు తన సాధనతో తన సిస్టమ్ ను టైట్ గా ఉంచుకొనవలయును.) నిజముగ మీ సొసైటీకి నేను ఒక మాట చెప్తాను. ఈ మీడియమ్స్ నేను చెప్పినటువంటి మీడియమ్స్ కాదు. నేను చెప్పినటువంటి మీడియమ్స్ వీరుకాదు, వీరి అంతరముగ ఉన్న ఫైనర్ సిస్టమ్‌ను టైట్ చేయవలసి ఉన్నది. వీరు తమ సిస్టమ్‌ను స్వప్రయత్నమున టైట్ చేసుకొనలేరు.వీరు మీద్వారా ఆస్థితికి ఎదగగలరు. ఇదే విధముగ వారు ఇంకొందరిని ఉన్నత పరచగలరు.

చాలా మంది ఆధ్యాత్మికవేత్తలు ఆధ్యాత్మిక సాధనతో వారి స్పిరిచ్యువల్ సిస్టమ్ ను స్వప్రయత్నముతో టైట్ గా చేసుకొనక టైట్‌గా ఉండి ఇంకొందరి స్పిరిచ్యువల్ సిస్టమ్స్ ను టైట్ చేసి వారు విజన్స్ ను పొందునట్లుగా చేయగలరని ఇంకొక సిస్టమ్ వద్దకు చేరుచున్నారు. ఆవిధముగ ఇంకొకరి సిస్టమ్ ను టైట్ చేయగలగలిగిన ట్యూబ్, మరి ఏఇతర జీవులలో కనపడదు. (జీవులు - ఆధ్యాత్మిక వేత్తలు)

(ఇతర జీవులను- మాస్టరుగారు పురుగులు - ఇన్సెక్ట్స్ అని అన్నారు.) ఆ ఆధ్యాత్మిక వేత్తలు వారంతట వారు మీ కడకు రావలయుననే అంతర్జ్ఞాన ఆలోచన వచ్చి మీ వద్ద ఆ ప్రశాంత భావమును పొంది వారికి గల సంశయాత్మక స్థితిని తొలగించుకొనిన మాత్రమే ఈ అనుభవములను పొందగలరు. కానట్లయితే వారిలో ఎలాంటి మార్పు కలుగక, ఎలాంటి ఫలితమును పొందలేరు. వాళ్ళు అనుమానపు ఆలొచనలతో, మునిగి పోయే భావములతో క్రమమయిన ఆధ్యాత్మికతకు దూరమయ్యేడు భావములను ఉత్పత్తి చేసుకొనుచు తమని తాము అసమ్మతి వాదులుగా చేసుకొనుచూ ఉత్సాహ హీనతతో కఠిన హృదయులై క్రమ విధానములేని అనేక చిత్ర విచిత్ర కారణములతో కూడిన దృష్టములను(దృశ్య దర్శనములు) చిత్రములుగా పొంది ఆధ్యాత్మికతకు తెరపడు విధానము జరుగును.

(ఈ యోగము మాత్రవే అనుకంపనతో తమతోటివారిని తమంతవారినిగా తయారుచేయగలదు.)

తరువాయి ..... రాబోవు సంచికలో

# విశ్వాసంతో కూడిన సంకల్పం

టి.యస్ శాస్త్రి
సత్యయోగాశ్రమం
హైదరాబాద్

**1994** డిసెంబర్ సమావేశములు హైదరాబాద్ సెంటరు వారు ఇసామియా బజార్ మేఘరాజు భవనం లో జరుగుచున్నవి. ఆ సమావేశముల మొదటి రోజు యోగ మిత్రురాలు శ్రీమతి శారదా మేడమ్ (రిటైర్డ్ లెక్చరర్ ఎ.యమ్.యస్ కాలేజ్) వారితో ఇంకొక మిత్రురాలిని తీసుకొని ప్రార్ధనకు వచ్చారు. ప్రార్ధన అనంతరం శ్రీమతి శారదగారు వారి మిత్రురాలిని నాకు పరిచయం చేశారు, వారు. వీరితో పాటు ఎ.యమ్.యస్ కాలేజ్ లో ప్రిన్సిపాల్ గా చేసి రిటైర్ అయినారని వారికి ఒక సమస్య ఉంది, దానికి మీరు సలహా ఇస్తారని తీసుకొని వచ్చాను అని చెప్పారు. వారు నమస్కరించారు. వారి పేరు నేను అడగలేదు. అయితే వారు ఈ విధంగా వారి సమస్యను నాకు వివరించారు.

స్వామీ నేను రిటైర్డు అయి **10** సం॥అయింది. మా వారు జిల్లా కోర్టు జడ్జిగా రిటైర్టు అయినారు. కుమారులిద్దరికి సంతానంతో ఉన్నతపదవులలో ఉన్నారు. మనుమలు మనుమరాండ్రతో మాకు కాలక్షేపానికి కొదువ లేదు. పిల్లలు మమ్మల్ని చాలా ప్రేమగా శ్రద్ధగా చూచుకొంటారు. నాకు, మావారికి ఆరోగ్యసమస్యలు ఇంతవరకు లేవు. చాలా ఆరోగ్యంగా ఉన్నాము. ఇంతవరకు ఏ మందులు కూడా వాడలేదు. డబ్బుకు ఇబ్బంది లేదు. సుఖానికి కొదువ లేదు. కానీ ఈ

మధ్య గొప్ప సమస్య వచ్చిపడింది నాకు, మీరు తీరుస్తారని వచ్చాను. అని ఏకరువు పెట్టింది. అంతా విని అన్నీ బాగున్నాయి కదా! ఇక సమస్య ఏమిటి? అయినా సమస్యలు తీర్చే శక్తి నాకేం ఉంది. పెద్దవారు మీరు, మాకు సలహాలు ఇవ్వదగినవారు, ఇలా చెప్పటం చాల ఆశ్చర్యంగా ఉంది అన్నాను. ఆమె ఇలా అన్నారు, అయ్యా ముందు నాసమస్య వినండి, మీరు తప్పక తీరుస్తారనే నమ్మకంతో వచ్చాను, దయచేసి వినండి అని అడిగింది. సరే చెప్పమన్నాను. ఆవిడ ఇలా ప్రారంభించింది.

నాకు ఈ మధ్య మతి మరుపు ఎక్కువయింది. అన్నీ మరచి పోతున్నాను. ఇప్పుడు చెప్పిన విషయం ఇప్పుడే మరచి పోతున్నాను. నా మీద నాకే అసహ్యంగా ఉంది. నా మతిమరుపుకు ఒక్కోసారి ఇలా మతి లేని బ్రతుకు కంటే హాయిగా చావటం మేలనిపిస్తుంది. మా మనుమలు కూడా అదే అంటున్నారు. మతి లేని దానా చావరాదా అని. అది హాస్యానికే కావచ్చుకానీ నాకు బాధగా ఉన్నది, అని బోరుమన్నది. దానికి నేను ఆవిడను ఓదార్చి అమ్మా ప్రతి వారికి ఉండేదే, వయసు మీరుతున్నకొద్దీ జ్ఞాపక శక్తి తగ్గటం, బుద్ధి మందగించడం సహజం. ఇది సమస్యే కాదు. విచారించవలసిన పనే లేదు అని ఓదార్పుగా అన్నాను.

దీనికి ఆవిడ ఇలా అన్నారు. స్వామీ అందరూ ఇలాగే అంటున్నారు. కానీ అందరిలాగా కాక సమస్యకు పరిష్కారం చెపుతారని నమ్మకంతో వచ్చాను. దయచేసి నా మనవి కాదన వద్దు అని బ్రతిమిలాడింది.

ఒక్కక్షణం ఆలోచించాను. మాస్టరుగారికి నమస్కరించు

కొన్నాను. అయ్యా వీరికి మీరే సమాధానం చెప్పాలి, అని మాష్టరుగారికి విన్నవించుకొన్నాను.  అప్పుడు ఆమెతో అన్నాను, అమ్మా మీరు నా మీద నమ్మకంతో వచ్చారు. నమ్మకం వమ్ముచేయటం నాకు తగదు. అందుకే మీ సమస్యను మా గురువుగారికి అప్పగిస్తున్నాను. నా మాటలు వారివే కాని నావి కావు, నేను కొన్ని ప్రశ్నలు వేస్తాను, సమాధానం చెప్పండి, అని అడిగాను. ఆవిడగారి గురించి గత 40, 50 సంవత్సరాల సంగతులు అడిగాను. అన్నిటికీ తేదీలతో సహా, ఉండే ఊరిపేర్లతో సహా, వెంట వెంటనే సమాధానం చెప్పింది. అమ్మా ఇప్పుడు ఒక్క విషయం నాకు అర్ధమయింది. మీ జ్ఞాపక శక్తి ఏమాత్రం తగ్గలేదు అని. అయితే మన జ్ఞాపక శక్తికి కొంత పరిమితి ఉంటుంది. ఆ పరిమితి దాటి అది స్వీకరించదు. అది ప్రకృతి తత్వం. అదే మీలోను జరుగుతున్నది. అంతే అంతకు మించి ఏమీ సమస్యలేదు. అయితే పరిష్కారం? లేదా అని మారు ప్రశ్న వేశారు. ఆలోచించాను. ఉంది అయితే విశ్వాశంతో నేను చెప్పినట్లు చేస్తారా అని అడిగాను. OK అన్నారు ఆమె. OK గాదు 100% విశ్వాసం ఉండాలి అన్నాను. ఉంచుతాను అన్నారు ఆమె. అయితే వినండి - మన మెదడులో మన జీవిత కాలంలో ఎన్నో విషయాలు సేకరించి పదిల పరచు కుంటాము. అలా 60, 70 ఏండ్లలో కొన్ని కోట్ల విషయాలు సేకరించి మెదడులో దాచాము. అది ఎండి పోయింది. దాని పరిధి దాటిపోయింది. అందుచేత కొత్తవిషయాలు లోనికి పోక బయట పడుతున్నాయి. అందుచేత మనలోని పాత జ్ఞాపకాలను తీసివేసి ఖాళీ చేస్తే కొత్త విషయాలకు అవకాశం ఉంటుంది అన్నాను. అదేలా వీలవుతుంది?

అని అమె అన్నారు. అవునమ్మా నింపుకోవటం తెల్సిన మనకు ఖాళీ చేయటం కూడా తెలిసి ఉండాలి. కానీ మనకు ఆ విషయం తెలియదు. ఖాళీ చేసుకునే శక్తి కూడా మనకు ఉంది అన్నాను. అదెలా సాధ్యం స్వామి అని అమె అన్నారు. సాధ్యమే ప్రశాంతంగా కూర్చొని గురువుగారికి నమస్కరించి అయ్యా నాలో పేరుకుపోయిన పనికిరాని జ్ఞాపకాలను తీసివేయ ప్రార్థన అని సంకల్పం చేసి కళ్ళు మూసుకొని కూర్చోండి. అలా వీలయినప్పుడల్లా 10 నిముషములు కూర్చోండి. నమ్మకంగా చేయాలి, మేము 3 రోజులు ఇక్కడ ఉంటాము. మీరు ఇంటికి వెళ్ళి మూడురోజులు చేసి నా వద్దకు రండి. ఆవిడ సరే అని చెప్పి వెళ్ళింది.

ఆవిడ మూడవ రోజు వస్తూ పండ్ల బుట్టతో వచ్చింది. రావడంతోనే నమస్కరించి అయ్యా నా సమస్య తీరిపోయింది, చాల సంతోషంగా ఉన్నది, ధన్యవాదములు అంటూ పండ్ల బుట్ట నా వద్ద పెట్టింది, నాకు ఆశ్చర్యం వేసింది. ఆవిడ సంతోషంగా ఉండటం చూసి నాకు నేను నమ్మలేకున్నాను. అంటే నేను నమ్మలేనంతగా ఆమె నమ్మకంతో అనుభవంలో పెట్టింది. అమ్మా మీరు పొందిన సంతోషం, సంతృప్తి అందరికి పంచి పెట్టండి అని ఆ పండ్ల బుట్ట అవిడకు అందించారు.

చూచారా విశ్వాశంతో కూడిన సంకల్ప ఫలితం ఇలా ఉంటుంది. అందుకే మన ప్రార్థన సంపూర్ణ విశ్వాసంతో చేస్తే మాస్టరుగారి సంకల్పం అతి త్వరలోనే నెరవేరుతుందనే నా అనుభవం నాకు నేర్పింది,

అంతా మాస్టరుదయ - మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్.

# మనయోగము- పారిభాషక పద వివరణ
# ఫోర్స్ - కారణము

**. . . . గత సంచిక తరువాయి**

కాన్షస్‌నెస్ . . .

ఇండివిడ్యువాలిటీ యొక్క కాన్షస్‌నెస్ కు అనగా ఒక ఇండివిడ్యువల్ మనస్సు ద్వారా ప్రవహించు ఆ ఇండివిడ్యువాలిటీ యొక్క మానసకు ఇంకొక ఇండివిడ్యువాలిటీ మనస్సును చొచ్చుకొని పోవు తనము లేదు. కొంతలొ కొంతగా తన ప్రకంపనలను ఇతరుల మనస్సు వరకు చేర్చి అనుకంపనలను ఇవ్వగల పరిస్థితి మాత్రము కలదు. అందువలన ఇతరుల మనస్సులోనికి పొయి అక్కడి విషయములను గ్రహించుట కుదరదు. కానీ ఇతరుల మనస్సు వరకు చేరి ఆ మనస్సు నుండి వచ్చు ప్రకంపనలను గ్రహించ గలుగుట కుదరవచ్చు. ఇది సాధనలొ పొందవచ్చును. (కానీ మన యోగములో ఒక్క ఫిజికల్ మాస్టరు గారి అంతఃకరణ (కాన్షన్స్) వారి అనుయాయుల అంతర్ స్థితులలో ప్రవేశించి పని చేయగల స్థితిని మాస్టరుగారు ప్రవేశ పెట్టిరి.)

ఇతరుల మనస్సులలో గల విషయములను యదాతథముగ గ్రహించుట కుదరదు గనక, ఆ విషయములను తెలుసుకొనవలెననెడి జిజ్ఞాస మానవులలో కలదు. ఈ కారణము చేతనే ఇతరుల స్వభావములను అవగాహన చేయు ప్రయత్నములోనే ఇతర స్వభావములను ఆవహించి వాటితో అనుసంధాన మేర్పరచుకొని, తెలుసుకొన ప్రయత్నము చేయుట జరుగును. దీని వలననే వివిధ అస్థిత్వ ఎపితీలియన్స్‌తో అనుసంధాన మేర్పరచుకొని ఒక మాంగీగా ఒక రూప స్థితిని పొంది వున్నది. దీనివలననే అనేక అస్థిత్వ స్థితులను తనలో ఇముడ్చుకొని వాటిని పరిశీలించు ప్రయత్న ఫలితముగ తనకు 'ఓవల్ ఫారమ్' ఏర్పడినది. ఈ విధమయిన అనుసంధానముల వలన అది ఒక తెలుసుగ మారినది. ఈ అనుసంధానములు ఏర్పడకముందు ప్రతి

ఇండివిడ్యువల్‌కు తన అంతరముగ గల వత్తిడుల వలన ఏర్పడిన వేడిమిలు కలవు. ఇవి పై అనుసంధానముల వలన వేడిమితో కూడిన మూసగా ఏర్పడి హీట్ లెవెల్స్ వచ్చినవి. పైన చెప్పిన లైట్, హీట్ రెండూ కూడా ఫోర్స్‌లే. ఇవి రూప నిర్మాణ కారణములుగా పనిచేయును. ఇవి నిర్మాణ కార్యక్రమములో మధ్యలో ఏర్పడిన ఇంటర్‌మీడియేట్ ఫోర్స్‌లు(కారణములు). ఇవి శాశ్వత రూప నిర్మాణ కార్యక్రమములో మధ్యలోనే వీగిపోవును. అనగా మొదట గల కాన్షస్, ఎలక్ట్రిక్, మాగ్నెటిక్, జంప్‌కిల్ లకు తోడుగా లైట్, హీట్ అనే ఫోర్స్‌లు లక్ష్యసిద్ధి కొరకు ఒక ఇండివిడువల్ ఆవరణ లో ఏర్పడినవి. వీటి ద్వారానే ఒక ఇండివిడ్యువల్ కు అవసరమైన జీవ రూప స్థితి ఏర్పడినది.

ఇండివిడ్యువల్ అస్థిత్వమునకు బాహ్యావిషయములను తెలుసు కొనుటకు ఎలాంటి ఇంద్రియముల అవసరము లేదు. కానీ అది పొందిన జీవావరణను (అగ్నివలన ఏర్పడిన ఆవరణ) తొలగించుకొనుటకు ఇంద్రియ సహకారము అవసరము. ఇంద్రియములు ఏక స్వభావ స్థితులు కావు. అవి వివిధ ప్రమాణ, వివిధ స్వభావ సామూహిక స్థితులు. అందువలన వాటి కాన్షస్‌నెస్, తేలికగా అన్నింటిగుండా ప్రసరించ లేదు. ఒక మానస ప్రమేయముతో మనస్సు ఏర్పరచిన ఇంద్రియముల గుండా మాత్రమే ఆ మనస్సు ప్రసరించగలదు. మనస్సు కూడా ఇంద్రియమే. అది ఏక స్వభావి కాదు. ఆ మనస్సును ఏర్పరచిన మానస (ఆత్మ యొక్క వ్యాపకత్వ లక్షణము) మాత్రము ఎన్నుకున్న అస్థిత్వమును ఆవహించి, ఆవరించి జ్ఞానమును పొందు ప్రయత్నము చేయును. ~~ఈ~~ విధముగ పొందు జ్ఞానము దాని సర్ఫేస్ నుండి కేంద్రమునకు ప్రసరిచును. అందువలననే ఇది కాస్మిక్ ఫీల్డ్‌లో 'ఓవల్' గా వర్కు చేయవలసి వచ్చినది. ఇది తన జీవ తత్వమును వదలించుకొను వరకు 'ఓవల్' గనే ఉండవలసి వచ్చును. కాస్మిక్ ఆవరణ తరువాత అనేక దశలు ఎదిగిన తరువాత మాత్రమే అది "మెమరీ

గ్లోబ్యులర్” అగును. మెమరీ గ్లోబ్యులర్ కానంతవరకు ఆ అస్థిత్వమునకు గిడ్డీనెస్ ఉండును. మనము గతములో ప్రతి ఇండివిడ్యువల్ లోని ఫోర్స్(కారణము) కు మూలము పరబ్రహ్మము అని, ఆ పరబ్రహ్మము యొక్క ఫోర్స్ రూపాంతరములు చెంది కాన్షస్ గను, ఆ తరువాత అది ‘ఎలట్రిక్’, ‘మాగ్నెటిక్’, జంప్‌కిల్ గను రూపాంతరము చెంది ఆ ఇండివిడ్యువల్ అస్థిత్వమునందే ఉండును, అని తెలుసుకున్న విషయమును మరల ఒక సారి గుర్తు చేసుకుందాము.

పరబ్రహ్మము - మహాశూన్యము

↓ పరబ్రహ్మము సంకల్పము

మహా శూన్యములో ఒక ఆవరణను ఏర్పాటు చేయును.

↓

ఆ ఆవరణ లోని మహాశూన్యమునకు చలనము(జ్ఞానము)గల గ్రాహ్యాస్థితి.

(ఇలాంటి మొదటి కారణము పరబ్రహ్మము ఆవరణలో ఏర్పడినవి.)

↓

consciousness గ్రాహ్యాస్థితి

ఎలక్ట్రిక్ మాగ్నెటిక్ జంప్‌కిల్

ఒక ఇండివిడ్యువల్ లో ఏర్పడిన ఏదయినా ఫోర్స్ (కారణము) దానిని, దాని లక్ష్య స్థితికి చేర్చిననే దాని మొదలు నందు అది అంతమగును అని మనము గతములోనే చెప్పుకున్నాము. అందువలన కాన్షస్‌నెస్ అనే ఫోర్స్ (కారణము) పరబ్రహ్మము తలపెట్టిన కార్యక్రమము అయిన తరువాతనే అంత మగును. అనగా ఒక ఇండివిడ్యువల్ లో ఎలట్రిక్, మాగ్నటిక్, జంప్‌కిల్ లు ఉన్నంత వరకు అసలు ఇండివిడ్యువల్ లో జరుగవలసిన

గతి లేక గమ్య మార్గము ఇంకనూ ఉన్నట్లుగనే మనము గుర్తించాలి. ఒక ఇండివిడ్యువల్‌లో పై మూటివలననే జీవ స్థితి కొనసాగుచున్నది. అనగా ఒక ఇండివిడ్యువల్ లో ఎలక్ట్రిక్ వలన జరుగు కెమికల్ ఛేంజ్ అనగా విశ్వము నుండి గ్రహించున్న పంచభూతములతో కూడిన ఆహారాది పదార్థములు తనలో మార్పు చెందుతున్నంత వరకు ఎలక్ట్రిక్ ఫోర్స్ పని చేయుచున్నట్లే గమనించవలయును. మాగ్నెటిక్ వలన ఇతరులను ఆకర్షించుట, హిప్నొటైజేషన్, మెస్మరైజేషన్‌లు బాహ్యముగ జరుగుట, అంతరముగా ద్విధృవత్వము ఉండుట అనగా హయ్యర్ -లోయర్ ల మధ్య ఇంట్యూషన్, ఇన్నర్ వాయిస్ మొదలగు ప్రక్రియలు జరుగట వలన మనలో ఇంకనూ మాగ్నెటిక్ ఫోర్స్ పనిచేయుచున్నది అని తెలియుచున్నది. ఇవి పనిచేయుట వలన మనము నిరంతరము అంతర్ముఖముగ ఉండలేక పోవుచున్నట్లుగ మనము గ్రహించవచ్చును.

మనము ఫస్ట్ ఆరిజిన్ లో చెప్పుకున్నట్లుగ పరబ్రహ్మ ఆవరణలోని తృప్తి గా ఉన్న మహాశూన్య ఆవరణ లో ఉబికిన సంకల్ప స్థితికి కాన్షస్‌నెస్ ఉండుట వలననే అది కొంతదూరము ప్రొలాంగ్ అయిన తరువాత తన స్థితి, స్థానములను గుర్తుకు తెచ్చుకొని తన మొదటి స్థితిని చేరు ప్రయత్నము చేసినది. అందువలననే తనకు గల మాలిన్యములను గమనించి శుద్ధిచేసుకొనుట జరుగుచున్నది.

మనము ఇప్పటివరకు ఒక ఇండివిడ్యువల్‌కు మొదటగా కాన్షస్‌నెస్ మాత్రవే ఉన్నదనియు, అది అనేక విధములయిన ఫోర్స్‌లుగ రూపాంతరము చెందినది అనియు, దానికిగల లక్షణములను కొన్నింటిని స్థూలముగ గ్రహించుట జరిగినది. ఇక ఆ రూపాంతరము చెందిన ఎలక్ట్రిక్, మాగ్నెటిక్‌ల గురించి తెలుసుకొనవలసి ఉన్నది.

మిగతా ... రాబోవు సంచికలో

# పరిప్రశ్నలు
# డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషాలు

. . . . గతసంచిక తరువాయి

ప్రశ్న : ఒక వ్యక్తి కి రెండు స్థూల దేహములు ఉంటవా? ఉంటే అతను రెండు చోట్ల కనబడే వీలు ఉందా? ఒకవ్యక్తి గొప్ప సాధకుడు. అతడు దేహమును వదిలిన తరువాత దహన సంస్కారములు జరిగిన తరువాత ఆ వ్యక్తి ఫిజికల్‌గా కనబడే అవకాశం ఉంటుందా?

జవాబు : పురాణములలో చెప్పబడినట్లుగా శ్రీకృష్ణుడు గోపికలకు ఒక్కొక్కరికి, ఎవరికి వారికి ఏక కాలములో వారి ఎదుట కృష్ణుడు ఉన్నట్లుగ బృందావనమున గోపికలకు అనుభవము వచ్చినట్లుగ చెప్పబడినది. అది ఎంత వరకు నిజమో మనకు తెలియదు. కానీ యం.యన్. గారు ఒక డిసెంబరు కాన్ఫరెన్స్‌లో ఈ రోజు రాత్రికి మీకు ఒక స్పెషల్ అనుభవము ఇవ్వదలచాను సరిగ్గా రాత్రి 12 గం॥లకు గమనించండి అని చెప్పిరట. ఆ రోజు రాత్రి ప్రతి ఒక్క సాధకునకు వారి ఎదుట యం.యన్ గారు కనబడి వారితో ముచ్చటించినట్లుగ ప్రతి సాధకుడు అనుభవమును పొందిరి. ఇది మన ముందు తరము వారు పొందిన అనుభవము.

యం.బి.యన్. గారి టయములో చాలామంది శిష్యులకు యం.బి.యస్. గారి ఫిజికల్ రూపము వారి ప్రక్కనే ఉన్నట్లు వారితో కలిసి పనిచేయుచున్నట్లు ఉన్న అనుభవములు కొన్ని తెలుసుకుందాము.

1. జానపాటి రామలింగయ్యగారు (నన్ను దత్తత తీసుకున్న తండ్రి) పొలములో నీరు పెట్టుటకు వెళ్ళినప్పుడు వారు తిరిగి ఇంటికి వచ్చేవరకు వారితోనే ఉండి కబుర్లు చెప్పుతున్నట్లు అనుభవమును పొందిరి.

2. ఘంటా పద్మనాభంగారు కూరగాయలు అమ్ముకొని జీవించేవారు. ఆయన తట్ట నెత్తిన పెట్టుకొని నడుస్తూ కూడా నెంబర్

1 చేసుకొనుటకు పర్మిషన్ ఉన్నది. వారు అట్లు చేసుకుంటూ తట్ట నెత్తిన పెట్టుకొని పోతూ ఉంటే యం.బి.యస్.గారు వారితట్టను మోస్తూ పద్మనాభం గారికి యోగ విషయములు చెబుతున్నట్లు చాలా సార్లు అనుభవము అయినది.

3. మా మేనత్తగారు అక్కపెద్ది అనసూర్యమ్మగారు విజయవాడలో ఉండేవారు. విజయవాడలో ఆమె గదిలో యం.బి.యస్. గారు ఆమెకు కబుర్లు చెబుతున్నట్లుగా అనుభవము అయ్యేడిది. గది బయట ఉన్నవారికి ఆ మాటలు వినబడి ఆమెను అనుమానించి గదిలోనికి వచ్చి చూడగా అక్కడ వారికి ఎవరూ కనబడక పోవుట కూడా జరిగినది.

4. వెంట్రావమ్మగారు పొలము వెళ్ళి గడ్డి కొసుకొనునంతవరకు ఆమెతోనే ఉండి గడ్డి కోయుచూ, కబుర్లు చెబుతూ గడ్డిమూటను నెత్తిన పెట్టుకొని ఊరి పొలిమేరలవరకు వచ్చెడివారట.

5. రామలింగయ్యగారు ఉద్రేకి. ఒకసారి పంతులుగారి మీద కొన్ని అపవాదులను విని వారిని తప్పుడు వానిగా భావించి వారిమీదకు కత్తి తీసుకొని వెళ్ళారు. అప్పుడు పంతులుగారు దేముడి గదిముందు ఉన్నారు. దూషణ పదజాలముతో వచ్చు వీరిని చూచి 'ఏమిటి ఆ ఆవేశం?' అంటూ అటు చూడు అని నారింజ చెట్టువైపు చూపించారు. (నారింజ చెట్టు దేముడు గదికి వాయువ్యమున ఉన్నది.) అక్కడ ఇంకొక యం.బి.యస్.గారి రూపము నారింజచెట్టు పాదులు సరిచేయుట చూచిరి. వెంటనే తప్పయినది అని వారి కాళ్ళమీద పడ్డారుట.

పైన వ్రాసిన అన్ని సందర్భములలో వారు పిడుగురాళ్ళ యోగా స్కూలునందు ఉండగా వేరొక చోట వారిని ఫిజికల్ గా చూచుట జరిగినది. కానీ చివర వ్రాసిన 5వ విషయములో యం.బి.యస్.గారి సమక్షములోనే వారి ఇంకొక భౌతిక దేహమును వారి అనుమతితో చూచుట జరిగినది.

ఇలాంటి అనుభవములు తరువాతి కాలములో కూడా జరిగినవి.

సందర్భానుసారముగ వాటిని ఉటంకించుట జరుగును.

ఈ విధముగ గతములో అనేక సందర్భములలో జరుగుట చరిత్ర చెబుతున్నది. ప్రస్తుతము కూడా అనుభవమునకు వచ్చుచున్నవి. దీనినిబట్టి మనకు తెలిసినది ఏమిటంటే ఆధ్యాత్మిక సాధనలో ఉన్నతిని పొందినవారు తమ స్థూల దేహమును అవసరమైనచో వేరొకచోట కూడా ప్రదర్శించుట జరుగుటకు అవకాశము కలదు అని తెలియుచున్నది.

ఇక ప్రశ్నలోని రెండవ విషయమునకు వచ్చిన, పైన చెప్పుకున్న గొప్పవారు అనేవారి దేహత్యాగానంతరము వారి దేహమునకు దహన సంస్కారములు పూర్తి అయిన తరువాత అట్టివారు సదేహముగ ఇతరులకు కనిపించు వీలు ఉన్నదా? అని.

మనము ఈ ప్రశ్నకు సమాధానము తెలుసుకోవాలంటే మన పుట్టుటకు అవసరమైన రూపనిర్మాణము గురించి తెలుసుకోవాలి. మొదటగా మహాపరనిర్వాణా లో బీజము తయావుతుంది. అది క్రమముగ కుంచించుకొనుచూ పరనిర్వాణ, నిర్వాణ, బుద్ధి, మానసిక, సూక్ష్మ, స్థూల బీజముగ రూపుదిద్దుకొనును. అదియే మన కుండలిని. ఇది క్రమముగ స్థూల దేహమును రాశి చక్రము ప్రకారము ఏర్పరచుకొనును. కుండలిని ఏర్పడినతరువాతనే ప్రజర్ బాడీ అయిన ఈథరిక్ బాడీ ఏర్పడును. మరల దేహ త్యాగ సమయమున ఒకొక్క లెవెల్ లోని పంచ ధాతువులను క్రింది నుండి మహాపరనిర్వాణ వరకు వరుసగా వదిలివేయుట జరుగును. ఇదియే హెచ్.పి.బి. - కీ. దేహమును పొందుట - విడచుట అనేది దాని మూలము అయిన సోర్స్‌కు సంబంధించిన విషయము. ఒక జన్మ తరువాత మరల దేహమును పొందవలయునన్న పైన చెప్పిన క్రమము మొత్తము జరుగ వలసి ఉన్నది. ఒక జన్మకు వచ్చునప్పుడు తన సోర్స్‌నుండి, సోర్స్‌లోగల కొంత అనవసర విషయములను తీసుకొని విశ్వావరణలో ఒక లాటిట్యూడ్

లాంగిట్యూడ్ లలో బీజము ఏర్పడుట జరుగును. ఒక సోర్స్ గతములో గల దేహమును మరల పొందవలయునన్న తన సోర్స్‌లోని అదే విషయమును తీసుకొని, గతములో రూపమును పొందిన లాటిట్యూడ్ లాంగిట్యూడ్‌లలోనే బీజము రూపుదిద్దుకొనవలసి ఉన్నది. కానీ ఒకసారి పొందిన దేహమును త్యజించిన తరువాత ఆ దేహమునకు అంత్య క్రియలు అయిన తరువాత అదే దేహమును పొందుటకు తన సోర్స్‌లో అదివరకటి(వెనుకటి) విషయము ఉండదు. అదివరకటి లాంగిట్యూడ్ లాటిట్యూడ్‌లు ఉండవు. (సృష్టి వెనుదిరగక ముందుకు సాగుచునే ఉ ండును.) అందువలన అదే దేహమును పొందుట కుదరదు. కానీ దేహమును చాలించనంతవరకు వారి దేహమును వేరొకచోట చూచుట సంభవమే. అందువలననే కొందరు తమ దేహమును విడువక సమాధియందు ఉంచుదురు. జీవించి ఉన్నవారిమాదిరిగనే సమాధిలోనికి వెళ్ళి, అతి తక్కువ హృదయ స్పందనతో ఎక్కువ కాలము జీవించి, తన శిష్యులకు తమ దేహముతో కనబడి సలహాలను ఇవ్వగల స్థితియందు ఉందురు.

అట్లుగాక చనిపోయినవారిని కొందరు మేము ప్రత్యక్షముగా చూచి స్పృసించితిమి అని చెప్పిన సందర్భమలలో ఖచ్చితముగ అలాంటి అనుభూతిని పొందిన వారు సెమీ కాన్షస్ లవెల్ నందు ఉండి ఉంటారు. వారికి అది సబ్ - కాన్షస్ అనిగానీ అది కాన్షస్ అనిగాని అర్ధమయ్యే స్థితిలో వారు ఉండరు. వారు యాస్ట్రల్ సెపరేషన్ అవస్థ యందు నిమగ్నమై ఉంటారు. యాస్ట్రల్ సెపరేషన్ అయ్యేస్థితి ఒక మంచి యోగ అనుభవమే. ఇది చాల ఇబ్బందికర పరిస్థితి. అనుభవములోనికి వచ్చినగానీ ఆ ఇబ్బంది తెలియదు. ఇటు జాగ్రదావస్థయందు, అటు సబ్‌కాన్షస్ నందు ఏక కాలములో ఉంటూ ఉండటమువలన ఆవిధముగ జరుగును.

తరువాయి . . . . రాబోవు సంచికలో

# గ్రంధ పరిచయము

## మాస్టరుగారి డైరీలు - 4వ భాగము

ప్రధమ ముద్రణ : 1998 జులై. పేజీలు : 256.

వాల్యూమ్ 12 తొ ప్రారంభమయి 14వ వాల్యూమ్ తో అంతమగును.

3-7-1919 న న్యూమూన్ కోర్సు గురించి, 8వ పేజీలో ఫుల్ మూన్ గురించి ఇవ్వబడినది. ఇది చాలా ముఖ్యమైన రెగ్యులేషన్ కనుక నాగాలు పెట్టకుండా సమయ పాలనతో హాజరు కావాలి అని సూచించారు.

19వ పేజీలో 1వ, 2వ, 3వ, 4వ కవర్ వర్కింగ్స్ ఇచ్చారు.

29వ పేజీలో మెంటల్, ఫిజికల్, యాస్ట్రల్ గురించిన రెగ్యులేషన్స్ ఇచ్చారు.

35వ పేజీలో ఫుల్ మూన్ నామములు వెన్నెలలో కూర్చోబెట్టి చేయించినట్లుగ ఉన్నది. మెదటి నామాన్ని నిల్చుని చేయించారు. అప్పుడు వెన్నెలనుండి చల్లదనాన్ని స్థూలం గ్రహించడం గమనించమని చెప్పారు. రెండవ నామాన్ని చేసేటప్పుడు చల్లటి పొర శరీరం లోకి చొచ్చుకొని పోయి శరీరం చుట్టూ ఒక వలయం తయారు కావటాన్ని గమనించమన్నారు. మూడవ నామాన్ని చేసేటప్పుడు గ్రామఫోన్ లో మాదిరిగా వచ్చే శబ్దాన్ని గమనించమన్నారు. నాలుగవ నామాన్ని చేసేటప్పుడు వెన్నెలలో కలిసి ఉన్న రంగులను సైట్ ద్వారా గమనించ మన్నారు.

యాస్ట్రల్ ఆర్డర్ థియరీ, కాస్మాస్ డెత్ కవర్ కన్వర్ట్ ఇటరనల్ థియరీలు కలవు.

51 పేజీలో ఒక్కొక్క కోర్సు నామం చేసినప్పుడు ఈ క్రింది వాటిని గమనించాలి అని చెప్పారు.

1. దృష్టితో వెన్నెల
2. మాస్టరు యొక్క రూపం
3. పైనుండి కుండలిని వరకు అండాకార పరిధిలో తెల్లటి కాంతి ప్రసారంతో కూడిన స్వంత ఈథరిక్ రూపం
4. లీలగా భూమి, గ్రహాల దర్శనం

దీనిని బట్టి మనం కోర్సులుగానీ, రెగ్యులేషన్స్‌గానీ చేస్తూ మాస్టరుగారు చెప్పినట్లు అబ్జర్వ్ చేస్తుంటే వర్కింగ్ తెలుస్తుంది.

57వ పేజీలో "మార్సు రెగ్యులేషన్ చేస్తున్న కాలంలో దీర్ఘకాలిక రోగాలు నయమయ్యే అవకాశం ఉంది" అని ఉన్నది.

76వ పేజీలో డార్క్ రెగ్యులేషన్ గురించి ఉన్నది.

వాల్యూమ్ 13 : 99వ పేజీలో - ఒక్కొక్క మీడియం 300 చొ॥ 33మంది మీడియములు 33గం॥ల్లో 12000 రెగ్యులేషన్స్ ను చేసినట్లయితే బ్రీతింగ్ సిస్టమ్ పనిచేయటం మొదలవుతుంది.

129వ పేజీలో- మార్సు రెగ్యులేషన్ జరుగుతున్న కాలంలో శారీరక మైన రెగ్యులేషన్స్ తీవ్రంగా ఉంటాయి అని ఉన్నది. జన్మ జన్మల అనుభూతులు కూడా కలుగుట జరుగును అని ఉన్నది. ప్రస్తుతపు వర్కింగ్ వల్ల బలహీనత, ఒళ్ళునొప్పులు కలుగవచ్చును అయినను భయపడవలసిన పనిలేదు. శీతోష్ణములకు లొంగని ఈథర్ లాంటి స్థితి కి స్థూలమును మార్చుతుంది అని ఉన్నది. ఫోనో రెగ్యులేషన్స్ జరుగుచున్నందున చెవులు గింగుర్లు తిరగటం, అసలు వినిపించక పోవటం జరుగ వచ్చును. భయపడవలసిన అవసరం లేదు.

185వ పేజీలో - ఎక్లిప్స్ కోర్సు గురించి ఉన్నది.

215వ పేజీలో - ట్రీట్‌మెంట్‌కు తగిన సమయం కాదు - మందులు వాడాలి - మందుల అవసరం ఉంటే.

249వ పేజీలో - మార్స్ వత్తిడి తీవ్రతవలన చిరాకు, ఆపుకోలేని కోపం ఉంటుంది కనుక ప్రశాంతంగా ఉండేలాగా ప్రయత్నించమని హెచ్చరిక చేసారు.

దీనినిబట్టి తెలిసేది - ఈ రెగ్యులేషన్స్ అనుభవజ్ఞుల సూచనలతో చేయుట అవసరం. డైరీలు ఉన్నాయి కదా అని చేస్తే స్థూలకే ప్రమాదం వచ్చే స్థితి కలదు. తస్మాత్ జాగ్రత్త. ఓం.ఓం.ఓం.

పరిచయకర్త
అక్కిరాజు అచ్యుత రామశర్మ

# సత్యయోగంలో సత్యవతి

గతసంచిక తరువాయి .....

ఒక రోజు పెద్దకుమారుణ్ణి దగ్గరకు పిలచి “నాకు మరణం ఎప్పుడు వస్తుందో మాస్టరుగారిని అడిగి చెప్పమంది”.“నీకు ఇప్పుడు మరణం లేదన్నాడు” కొడుకు. అవును ఎందుకు? ఒకసారి మీనాన్న మీ అందరి జాతకాలు చూపిస్తూ నాజాతకం కూడా చూపించాడట. నాకు 59వ సంవత్సంలో చావుందని చెప్పాడట! ఏం జోతిస్యమో ఏమో! ఆయన 52 సంవత్సరాలకే పోయాడు. నేను 90 దాటినా బ్రతికే ఉన్నాను. ఎందుకీజీవితం. రాత్రిపూట నిద్ర పట్టదు. కడుపులో మంట. విరోచనాలు. ఈ నరకం భరించలేకున్నాను. చావు నాకెప్పుడురా! నాకన్నా చిన్నవాళ్ళందరూ పోతున్నారు. పాపం రాంమూర్తి. అతని భార్య కూడా పోయిందటగా. యం.యన్.గారి కూతురు శారదా పోయింది. వీరయాయరు పోయాడుట. ఆచారి పోయాడట. అందరూ ఒకరి తరువాత ఒకరు పోతున్నారు. నాకు చావు రాదేంటి? చాల నిరుత్సహంగా అంది సత్యవతి.

అలా అనకూడదమ్మా! నీవే చెప్తుండేదానివే! అవాచకాలు అనరాదని. మరి ఈ పిచ్చి మాటలు మాట్లాడుతావు.

“అది సరే గానీ ఏదన్నా ఒక పాత శాలువా నీది ఉంటే ఈ తడవ పట్టుకు రా”

“అదేంటే పాత శాలువ అడుగుతావు! మాస్టరుగారు మనందరకు కొత్తవి ఇస్తానంటే నీవు పాతవి అడుగుతావు”

“అదేరా ఈ పాతది మాస్టరుగారు తీసుకు వెళ్తేగదా! కొత్తది ఇచ్చేది. ఆ కొత్తదానికోసం ఈ పాత పడిన శిధిలమయిన దాన్ని తీసుకు వెళ్ళమనేది.”

“పాతది తీసుకు వెళ్ళడానికి ముందు దాని జేబుల్లో దాగిన వాటిని ముందు ఖాళి చేయాలిగా! అలాగే ఈ జన్మతో వచ్చిన సంచిత, ప్రారబ్ధ, ఆగామి కర్మలన్నీ ఖాళీఅయితేనే ఈ పాత దాన్ని తీసుకళ్లేది. మాస్టరుగారు

చెప్పారుగా! ఎవరైతే ఈ యోగం కనీసం 10 సం॥ పూర్తిచేసి వుంటారో వారికి మాత్రమే శుద్ధి కార్యక్రమానికి అర్హులు. అలా అర్హత పొందినవారు తిరిగి మాడిఫికేషన్ కొరకు అర్హత పొందినవారుంటారో, వారు పర్మినెన్సీ అనే నూతన వస్త్రాన్ని పొందే అర్హత వస్తుంది. అందుకే ఇప్పుడు జరుగుతున్న రెక్టిఫికేషన్స్. కనుక ముందు ఈ కార్యక్రమం పూర్తయ్యే వరకు ఇప్పుడున్న దాన్నితీసుకు వెళ్ళే. . . . తీసుకు వెళ్ళు అనకు అన్నాడు కుమార్డు.

"అదేరా ఆ ప్రోగ్రాంనే త్వందర చేయమని చప్పేది. ఆయన ప్రోగ్రామ్ లో నేనెన్ని దబ్బలు తిన్నానో తిన్నదాన్ని నాకు తెల్సు. నా ఆయర్దాయం 60 నుంచి 90 యేండ్ల పైగా ఎందుకు పెరుగుతున్నదో కూడా నాకు తెల్సు. కానీ అప్పుడు ఆయన చేత, ఆయన మేనత్తలచేత దెబ్బలు తిన్నాను. తర్వాత మీచేత దెబ్బలు తిన్నాను. ఇప్పుడు కడుపులోపుండుచేత, ఈ మంచములో మల మూత్రాలతో నాని దెబ్బలు తింటున్నాను. ఇంతకన్నా నరకం వేరేముంటుంది. అంది పచ్చిజామకాయ కొరుక్కు తింటూ సత్యవతి.

మా బావగారు మద్రాసులో చదువుకొంటుండంగా టంగుటూరి జానకిరామయ్య, మాపెదనాన్నకు మంచి స్నేహితుడట, ప్లీడరు చదవుచన్నప్పుడు చివరి పరీక్షకు ముందురోజు చాల పెద్దజ్వరము వచ్చి వళ్ళు తెలియకుండా వుందట! ఆ సమయంలో జానకిరామయ్య వచ్చి మాస్టరు మంత్రం చెప్పి నమస్కరించుకో మన్నాడుట. అలాగే బావగారు నమస్కారం పెట్టుకొని పడుకున్నారుట. నిద్ర పట్టింది. ఆ నిద్ర రాత్రిదాకా పోతునే ఉన్నారుట. నిద్ర మెలకువ వచ్చేసరికి రాత్రి 9 గంటలయింది. నీరసం. చదవలేడు. తెల్లవారితే పరీక్ష. ఈ పరీక్ష పూర్తయితే గానీ 'లా' పట్టా రాదు. ఉన్న ఆస్తంతా అమ్మకొని వచ్చి చదువుతున్నా. ఈ పరీక్ష పోతే తిరిగి చదివే స్థోమత లేదు ఎట్లా? ఆలోచించి జానకిరామయ్య చెప్పిన స్వామికి నమస్కరించి పడుకున్నాడట. మంచి నిద్ర మళ్ళీ పట్టింది. నిద్రలో మాస్టరుగారు దర్శనమిచ్చి భయపడవద్దు పుండరీకాక్షుడూ, ఇదిగో రేపటి

పరీక్షా పత్రం. ఇవి ఆ ప్రశ్నల సమాధానాలు. చదువు అంటూ చదివించారుట! ఆ రాత్రి స్వప్నంలో. మరుసటి రోజు ఉదయం హాయిగా నిద్ర లేచారుట. మళ్ళీ నమస్కరించుకొని పరీక్షా కేంద్రానికి వెళ్ళి కూర్చున్నారుట! అక్కడ పరీక్ష పేపరు చేతికిస్తే అది రాత్రి స్వప్నంలో మాష్టరుగారు చూపించిన చదివించిన ప్రశ్నలే! ఎంత ఆశ్చర్యం. ఇక సమాధానాలు వ్రాయబోగా తన చేయి వ్రాయడం మొదలు పెట్టిందట తన ప్రమేయం లేకుండా! ప్లీడరు పరీక్ష పాసయ్యాడు నాడు. లక్షలు సంపాదించాడు. పాడు చేశాడు.

జానకిరామయ్య మా బావగార్ని ఈ యోగంలో దింపుతే ఈ హనుమాయమ్మగారు ఆంజనేయులు గారు నన్ను, మీనాన్నని ఈ యోగంలోకి దింపారు. వాళ్ళు వెళ్ళి పోయారు.

నేనిక్కడ మిగిలి పోయాను. నాకంటూ ఇల్లు- వాకిలి లేకుండా ఈమాష్టరు!

"లేక పోవడమేంటీ? ఈ ఇల్లు - వాకిళ్ళునీవి కావా! నాన్న కట్టుకొని అమ్మకొంది ఒక్కటి. ఇప్పుడు మేమందరం పది ఇండ్లు వంద వాకిళ్ళు కట్టి చ్చాము. ఇవన్నీ నీవి కావా?

"అవన్నీ నా వెట్లా అవుతవి. అవి మీవి, మీ పెళ్ళాలవి.

అది సరే ముందు మాష్టరుగారికి చెప్పు, మా అమ్మకు తొందరగా విముక్తి కల్పించమని.

" అమ్మా! మళ్ళీ అదేమాట ? మనం పుట్టింది చావటానికి కాదే! జీవించడానికి! మళ్ళీ చావు అనే మాట ఎత్తకు."

"సరే ఆ స్థితి వచ్చేవరకూ చస్తూ పుట్టూ వుండవలసిందేగా?

"అది మనకు కాదు. మళ్ళీ పుట్టటం అనేది మనకు కాదు, మనం మాష్టరుగారి సాన్నిధ్యంలో మిగిలిన యోగ సాధన పూర్తి చేసుకొని తేజ స్వరూపాలను ధరిస్తాం."

"నాకు తెలుసులే పోయి అన్నం తిను."

ఆ రోజు సంభాషణ అంతటితో ఆగి పోయింది.

ఎప్పుడైనా సరే ఎవరైనా తనను చూడవచ్చిన వారిని ముందు సత్యవతి వేసే ప్రశ్న"నేను ఇంకా ఎంత కాలము బ్రతుకుతా? లేదా యోగం నీవు చేస్తున్నావా! మాస్టరుగారుఎప్పుడయినా నీకు కనిపించాడా!" అని. ఆ వచ్చింది ఎవరైనా - ఏ సమయంలో నైనా సరే కాఫీ పెట్టించి ఇచ్చేది. డబ్బా తీసి పటికి బెల్లం పలకులు పెట్టేది. ఆ మధ్య ప్రార్ధనలకని కరీంనగర్ కు జయకుమార్,(కుంభకోణం స్కూల్ ప్రస్థుత అధిపతి), యోగానంద్ దంపతులు మొదలైన వారిని ఎంతో ఆప్యాయంగా పలుకరించి ఆశీర్వదించిందట. జయకమార్ కు వంద రపాయలిచ్చి సత్కరించిందట. వచ్చినవాళ్ళందరితో ఎంతో హుషారుగా సంతోషంగా యోగ కబుర్లు చెప్పుకుంటూ గడిపానని ఆ తరావత నాతో చెప్పింది. వాళ్ళను వరంగల్లు వెళ్ళి నిన్ను కలువమన్నాను. కలిశారా అని అడిగింది. ఆ తరువాత నిద్రిస్తున్నట్లు అటు తిరిగి పడుకుంది. ఆ తరువాత కొన్నాళ్ళకు ఆరోగ్యం బాగా క్షీణించింది. కానీ జ్ఞాపక శక్తి, కంటిచూపు, పంటి బలం బాగా ఉన్నాయి. నాకు తెలిసినంతవకు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడేది కాదు. కరీంనగర్ లో ఆనంద్ ఆఫీస్ పనులమీదో - రోటరీ క్లబ్ (రోటరీ గవర్నర్) పనుల మీదో, నెలలో ఎక్కువ భాగం కరీంనగర్ కు బయటి ప్రాంతాలలో తిరుగతూ ఉండేవాడు. వాడి ఆరోగ్యం అంత సంరయినది కానందున అతనితో పాటు అతని భార్య కూడా వెళ్తూ ఉండేది. అందువల్ల ఇంట్లో పనివాళ్ళు తప్పించి ఇంటివాళ్ళు ఎవరూ వుండేవారు కాదు. కూతుళ్ళు ఉన్నారంటే వాళ్ళ వాళ్ళ భర్తలు, పిల్లలతో వాళ్ళ వాళ్ళ గ్రామాలలో వుంటూ ఎప్పుడో నెలకొసారి వచ్చి సత్యవతిని చూచి పోతుండేవారు. నన్నెవరూ పట్టించుకొనడం లేదనే అపోహ ఆమెలో ఉండిపోయింది. అందువల్ల కావచ్చు రాను రాను మాస్టారు . . . . ఓ మాస్టారు అంటూ పెద్ద పెద్ద కేకలు పెడుతూ ఉంటే రోడ్డున పోయే వాళ్ళు ఇంట్లో ఉన్న పెద్దావిడకేంజరిగిందని ఇంట్లోకి వచ్చి అడుగుతుండే వాళ్ళు. ~~ఈ~~ విషయం

ఆనంద్ అవమానంగా భావించేవాడు. అలా కేకలు వేయొద్దు అంటూ చెప్పేవాడు. మీరెవరూ ఇంట్లో ఉండరు, ఉన్న ఆ ఒక్క మాస్టర్ని కూడా పిల్చుకోవద్దా అని ఎదురు ప్రశ్నిస్తూ నన్ను మాస్టరు . . . మాస్టరు అనొద్దంటున్నారని పెద్దబ్బాయి వాళ్ళకు చెప్తుండేది.

సత్యవతి గారి పెద్దబ్బాయి వచ్చి కూర్చుంటే మాస్టరుగారి ఫోటో ఒకటివ్వమనేది. అలా ఆమె ఫోటోలు సేకరించి తనను చూడటానికి వచ్చిన సాధకులకు ఆ ఫోటోలు ఇస్తుండేది.

చూడటానికి వచ్చిన యోగ సాధకులు ఎవరన్నా అమ్మగారు యోగంలో మీ అనుభవాలు చెప్పండి అని అడిగితే చాలు! ప్రారంభిస్తుంది.

ఈ యోగంలో నేను నా 16వ ఏట చేరాను. అప్పటినుండి ఇప్పటిదాకా చేస్తునే ఉన్నాను. ఇప్పుడు నా వయస్స 94 సం॥. అంటే దాదాపుగా 78 సం॥ నుంచి చేస్తున్నాను. అంటే మాపెద్దబ్బాయికి 74 సం॥ వాడు పుట్టకముందు నుంచే యీ యోగంలో ఉన్నాను. చేరిన నాటినుంచి ఎన్నో ఆటు పోటులు ఎదుర్కొన్నాను. యోగం ఏం పూలబాట కాదు. అది ముళ్ళ బాట - గాజుపెంకుల బాట. ఎన్నో బాధలు, నెప్పులు పడ్డాను. పట్తున్నాను. అంత మాత్రాన ఇదేం తీసేసిన యోగం కాదు. డబ్బు దస్కం కోసం ఈ యోగం కాదు. జన్మరాహిత్యం కోసం! మావాడు చెప్తాడు ఇది కర్మరాహిత్యమని. ఇన్నేళ్ళు నేననభవిస్తున్నది కర్మరాహిత్యం కోసమట! అందుకు నాకు మరో 40 ఏండ్ల ఆయుస్సు పొడిగించారట! నాకు పది మంది సంతానం. ముగ్గురు మొగ పిల్లలు, ఏడుగురు ఆడపిల్లలు. మాఆయన పోయేనాటికి మా చిన్న ఆడపిల్ల దుర్గకు మూడు దాటి నాలుగు వచ్చింది. ఈ ఆనంద్ కు తొమ్మిదో ఏడు. పెద్దోడికి ఇరవైరెండు. వాడికి అప్పటికే పెండ్లయింది. కోడలు కాపురానికి వచ్చింది. అది నాకు కోడలు కాదు కూతురులా ఉంటుంది. ఇవ్వాళ నా కూతుళ్ళు గొప్పవాళ్ళు. అందరూ స్వంత మేడలు కట్టుకున్నారు. కార్లు కొనుక్కొన్నారు.

నా చిన్న కొడుకులు ఇద్దరూ ఆర్థికంగాను ఉన్నత స్థితిలో వున్నారు.

పాపం! కష్టపడిందల్లా పెద్దోడు. వాడి దగ్గర డబ్బులేదు. యోగం ఉంది. నా పది మంది సంతానంలో ఈ మాస్టరు యోగం అబ్బింది పెద్దోడికి మాత్రమే. ఆంజనేయులుగారు, హనుమాయమ్మగారు అను దంపతులు వుండేవారు. వాళ్ళు పెద్దోడిని ఎప్పుడూ వాళ్ళ దగ్గరే వుంచుకునేవారు. వాడికి ఉపదేశం చేసింది కూడా వాడు నా గర్భంలో వుండగనే ఆంజనేయులుగారు ఉపదేశం చేశారు అంటూ తన వెనకటి జ్ఞాపకాలన్నీ నెమరువేసుకొని చెప్తూఉండేది.

సత్యవతి చెప్తున్నదంతా విన్న అతను ఇలా అన్నాడు. అమ్మా! యోగాన్ని గూర్చి భయపడేటట్లు చెప్తే ఎలాండి. చూస్తూ చూస్తూ ఎవరన్నా యీ యోగంలో చేరుతారా? అని ప్రశ్నించాడు.

భలే వాడివయ్యా! నారాయణ యోగం చేస్తున్న ప్రహ్లాదుణ్ణి ఆ యోగం ఎన్ని నరక యాతనలు పెట్టింది భాగవతంలో చదవలేదా? అవి ఎవరికి తెలియవు. తెలిసినా విష్ణుమర్తి దేవాలయాలకు వెళ్ళే వారు, విష్ణుమూర్తి వ్రతాలు ఆచరించేవాళ్ళలో మన యోగం చేసేవాళ్ళు ఒక చిన్న నలుసంతైనా వుంటారా? మనలను ఉద్ధరించటానికి వేలు లక్షల సాధకులు అక్కరలేదు. శ్రద్ధా భక్తులతో యోగం చేసేవారు ఒకరిద్దరైనా చాలు! వాళ్ళే ఈ జాతిని ఉద్ధరిస్తారు. అమరత్వాన్ని అందిస్తారు. గంగిగోవు పాలు గరిటెడైన చాలు . . . . ఆ తర్వాత అతనింకేమి మాట్లాడ లేదు.

కరీంనగర్ లో సత్యవతి దగ్గర వున్న హెల్పర్ క్రిష్టియన్. డిసెంబర్ 25 వ తేదీ వచ్చింది. అమ్మా ఈ వేళ క్రిస్టమస్. నేనుచర్చికి వెళ్ళి మధ్యాన్నం 3 గంటలకు వస్తాను, అని చెప్పి వెళ్ళింది.

సరే తింటానికి ఇంట్లో ఏమయినా ఉన్నాయా అడిగి తెచ్చిపెట్టు అంది. బిస్కెటుల ఉన్నాయని నాలుగు బిస్కెట్లు తెచ్చింది కోడలు విజయ.

"ఆకలిగా ఉంది అన్నం అయిందా, విజయా"

లేదత్తయ్యా! పాలు తీసుకు వస్తా అంటూ కోడలు విజయ లోనికి వెళ్ళి పాలు వెచ్చ చేసుకొని తెచ్చింది. "అత్తయ్యా పాలు" అంది విజయ

పలుక లేదు సత్యవతి.

మరోమారు పిలిచింది - పలుకలేదు కదలలేదు.

కాలు పట్టుకొని లాగింది - ప్రతిస్పందన లేదు.

వెంటనే ఆనంద్ ను పిలిచింది. ఆనంద్ వచ్చి చూచి ప్రక్కనే ఉన్న డాక్టరును పిలిచి చూపించారు.

వెళ్ళిపోయిందన్నాడు - డాక్టరు

అప్పుడే 11-30 దాటింది సమయం.

వరంగల్లు లో డిసెంబర్ సమావేశాలకు ధ్యానమందిరాన్ని శుభ్రం చేసుకుంటుంటే యీ వ్యాస రచయితకూ ఆనంద్ ఫోన్ వచ్చింది. వరంగల్లు యోగ సాధకుడు 'హరగోపాల్' కార్లో రచయిత, సరోజిని ప్రొఫెసర్‌గారు, వారి సతీమణి గంటన్నర సేపట్లో కరీంనగర్ చేరారు. పడుకొని ఉన్నట్లు అమ్మ చెవిలో "మాస్టర్ యం.యన్. నమస్కారమ్, మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్" అంటూ నాల్గయిదు సార్లు పెద్దగా ఉపదేశిస్తూ ఉండగా 'అమ్మ' మాట జ్ఞప్తికి వచ్చింది. "నేను పోతే మళ్ళి నన్ను రప్పించటానికి ప్రయత్నించవద్దు. నేను రాను. మాస్టరుగార్ల వద్దనే ఉంటాను. "

అమ్మ ప్రశాంతంగా నిద్ర పోతున్నట్లుంది.

పూనాలో ఉన్న కూతుళ్ళు ముగ్గిరి రాక కోసం అమ్మను 24 గంటలు వుంచవలసి వచ్చింది. ఏసమయంలో కూడా అమ్మ తేజస్సులో ఏమాత్రం మార్పు రాలేదు. శరీరం ఏమాత్రం గట్టిపడలేదు. సామాన్యంగా పార్థివ దేహానికి ఉన్న లక్షణాలేవి అమ్మలో అక్కడ కనించలేదు. ఆ చిరునవ్వు అలానే ఉంది. అమ్మ యోగంలో ఉంది.

మాస్టర్ యం.యన్. - సి.వి.వి. గారి సన్నిధిన నిర్వాణాలో వుంది.

దామరాజు వెంకట హనుమంతరావు
(సత్యవతి గారి జేష్టపుత్రుడు - వరంగల్లు)

# ప్రత్యేక సాధన దినములు

## పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో మనయోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు

సూర్యోదయం సమయములో ఉన్న తిధులను ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిధి, వార, నక్షత్ర, రాశీ లకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | |
|---|---|---|
| **05-9-2013** | బుధవారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| **17-9-2013** | మంగళవారం | ధనిష్ట నక్షత్రం |
| **19-9-2013** | గురువారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్, ధనిష్ట |
| **24-9-2013** | మంగళవారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| **04-10-2013** | శుక్రవారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| **14-10-2013** | సోమవారం | ధనిష్ట నక్షత్రం |
| **18-10-2013** | శుక్రవారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| **21-10-2013** | మంగళవారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| **03-11-2013** | ఆదివారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| **11-11-2013** | సోమవారం | ధనిష్ట నక్షత్రం |
| **17-11-2013** | ఆదివారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| **18-11-2013** | సోమవారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |